జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 30, జులై 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం



## శ్రీశైలం డ్యాం గేట్లు ఎత్తివేత

- సాగర్ జలాశయానికి పెరిగిన వరద

నాగార్జునసాగర్, మహానాడు:
కృష్ణానదిపై ఉన్న శ్రీశైలం జలాశయానికి ఎగువ నుంచి భారీగా వరద వస్తుండటంతో డ్యాం మూడు గేట్లు ఎత్తి నీటిని కిందకు వదులుతున్నారు. శ్రీశైలం జలాశయం నుంచి నాగార్జుసాగర్ జలాశయానికి సోమవారం 1,32,760 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. మిగతా.. 8లో





## డిప్యూటీ కలెక్టరు పోస్టు..


# ఒక్కోరికి ఒక్కోలా!

- ప్రవీణ్‌ప్రకాష్ పుణ్యాన డిప్యూటీ కలెక్టరు పోస్టు దక్కని బాధితుడు
- దివంగత ఐఏఎస్ రమామణికి పోస్టింగ్ ఇవ్వకుండా వేధించిన ప్రవీణ్ ప్రకాష్
- ఢిల్లీ బిల్లులు క్లియర్ చేయకపోవడమే రమామణి చేసిన పాపం
- ఆ ఆగ్రహంతో ఆమెకు పోస్టింగ్ ఇవ్వని ప్రవీణ్‌ప్రకాష్
- టీడీపీకి సంబంధించిన అధికారి అని రాసిన ప్రవీణ్
- దానితో మనస్తాపానికి గురయి మంచం పట్టి మృతి చెందిన ఐఏఎస్ రమామణి
- రెండేళ్ల తర్వాత ఆమె ఉద్యోగం కొడుక్కు ఇచ్చిన జగన్ సర్కారు
- అది కూడా డిప్యూటీ తహశీల్దార్‌తో సరిపుచ్చిన ముత్యాలరాజు
- మిగిలిన వారికి నేరుగా డిప్యూటీ కలెక్టర్ పోస్టింగులు
- బాధితుడి అర్జీని తొక్కిపెట్టిన జగన్ సర్కారు
- డిప్యూటీ కలెక్టరు పోస్టులు పాలకుల దయాధర్మమేనా?
- కూటమి సర్కారయినా న్యాయం చేస్తుందా?

(మార్తి సుబ్రహ్మణ్యం)
ఆమె విజయవాడ వాణిజ్య పన్నుల శాఖ కమిషనరేట్‌లో సెక్రటరి టు కమిషనర్. పేరు టి.కె. రమామణి. ఐఏఎస్ అయిన ఆమె.. మరొక ఐఏఎస్ అధికారి వేధింపులకు మానసికవేదన అనుభవించి, కరోనా సమయంలో కన్నుమూశారు. పోస్టింగు కోసం కాళ్లరిగేలా తిరిగినా కనికరించని.. సదరు ప్రవీణుడి వేధింపులు, మానసిక క్షోభగా మారిన ఫలితంగా మంచం పట్టారు. దానితో మంచంలోనే మరణించారు. విచిత్రమేమిటంటే.. ఆమె టీడీపీకి సంబంధించిన అధికారి అంటూ తన నివేదికలో రాసి ఆమెను మానసికంగా వేధించి, చావుకు పరోక్షంగా కారణమయిన సదరు అధికారి.. ఆసుపత్రికి వచ్చి కుటుంబ మిగతా.. 2లో

## త్వరలో రాజముద్రతో

# పాసు పుస్తకాలు



- జగన్ బొమ్మల వల్ల రూ.700 కోట్ల వృథా
- రెవెన్యూ శాఖపై సీఎం చంద్రబాబు కీలక నిర్ణయాలు
- 78 లక్షల రాళ్లపై మాజీ సీఎం పేర్లు తీయాలంటే రూ.15కోట్లు ఖర్చవుతుంది
- మంత్రి అనగాని సత్య ప్రసాద్

అమరావతి,మహానాడు:
రెవెన్యూ స్టాంపులు రిజిస్ట్రేషన్లపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర సచివాలయంలో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో ముఖ్యమంత్రి కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

త్వరలో రాజముద్రతో భూ యజమానులకు పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. ప్రజల పాసు పుస్తకాలపై మాజీ సీఎం జగన్ తన బొమ్మల కోసం రూ.15 కోట్లు ఖర్చుచేశారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లు, ప్రజల కోరిక మేరకు రాజముద్రతో కొత్త పాసుపుస్తకాలు ఇచ్చేందుకు సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు.

ఈ సందర్భంగా రాజముద్రతో ఉన్న పుస్తకాన్ని ముఖ్యమంత్రికి అధికారులు చూపించారు. క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేస్తే ఆస్తి వివరాలు, ఆ ఆస్తి అడ్రస్ వద్దకు తీసుకువెళ్లే మ్యాప్ కూడా వచ్చేలా అధికారులు ఏర్పాటు చేశారు. రీ సర్వే పేరుతో పొలాల సర్వేకి వైసీపీ ప్రభుత్వం భారీగా నిధులు ఖర్చు చేసింది. సరిహద్దు రాళ్లపైనా తన బొమ్మలు ఉండాలన్న నాటి సీఎం జగన్ కోరిక తీర్చుకునేందుకు రూ.650 కోట్లు ఖర్చు చేశారు.

కేంద్రం చెప్పిన రీ సర్వేలో ఎక్కడా రాళ్లు పాతమని చెప్పకపోయినా తన బొమ్మల కోసం జగన్ గ్రానైట్ రాళ్లు సిద్ధం చేశారు. మాజీ సీఎం బొమ్మ ఉన్న 77 లక్షల గ్రానైట్ రాళ్లను ఏం చేయాలనే విషయంపై ప్రభుత్వ కసరత్తు చేస్తోంది. ఆ రాళ్లపై బొమ్మలు చెరపడానికి మరో రూ.15 కోట్లు ఖర్చు అవుతుందని అధికారులు తాత్కాలిక అంచనా వేశారు. జగన్ బొమ్మల పిచ్చి వల్ల మొత్తంగా రూ.700 కోట్ల మిగతా.. 2లో

## తప్పు చేసిన ఏ ఒక్కరినీ

# వదిలిపెట్టను!

- ఎన్డీఏ సమావేశంలో సీఎం స్ట్రాంగ్ వార్నింగ్

అమరావతి, మహానాడు:
తప్పు చేసిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టబోమని టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. వీడియో కాన్ఫిరెన్స్ లో జరిగిన ఎన్డీఏ సమావేశంలో సీఎం మాట్లాడుతూ.. తప్పు చేసిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టమని హెచ్చరించారు. ఎందుకు వదిలిపెట్టకూడదనే దానిపై కూడా క్లారిటీ మిగతా.. 2లో



## మేం కాపులం..

# ఎవడ్రా నువ్వు?

- మంత్రి సుభాష్ కారును ఆపి వీరంగం సృష్టించిన మందుబాబులు

కోనసీమ,మహానాడు:
మందుబాబులు వీరంగం సృష్టించారు. కోనసీమ జిల్లా కె.గంగవరం మండలం మసకపల్లిలో మంత్రి వాసంశెట్టి సుభాష్ కాన్వాయ్‌ను అడ్డుకున్నారు. గంజాయి మత్తులో మేం కాపులం.. ఎవడ్రా నువ్వు అంటూ రెచ్చిపోయారు. వరద బాధితులను పరామర్శించడానికి మంత్రి వచ్చిన సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది.
మంత్రి వాసంశెట్టి సుభాష్ కాన్వాయ్‌ను ఆపి.. హంగామా చేసిన ఆరుగురు యువకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారంతా రాజమండ్రికి చెందిన వారిగా గుర్తించారు. మట్లపాలెం వెళ్లి మందు తాగకుండా, వేసుకున్న కడియాలు తీసేసిన యువకులు.. యానాంలో మందు తాగి, రాజమండ్రికి వెళ్తున్న సమయంలో ఇలా రెచ్చిపోయారని పోలీసులు వెల్లడించారు.

## ఆగస్టు 15 నుంచి

# అన్న క్యాంటీన్లు



మంగళగిరి,మహానాడు:
అన్న క్యాంటీన్లపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆగస్టు 15న పట్టణ ప్రాంతాల్లో వంద అన్న క్యాంటీన్లు ప్రారంభించాలని నిర్ణయించింది. సెప్టెంబరు నెలాఖరుకు మిగిలిన 83 క్యాంటీన్లను అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. ఆగస్టు 15 రోజునే 183 క్యాంటీన్లను ప్రారంభించాలని మొదట భావించినా కొన్నిచోట్ల భవన నిర్మాణ పనుల్లో ఆలస్యం అయ్యే అవకాశం ఉందని అధికారులు ప్రభుత్వానికి తెలిపారు. ఈ కారణంగానే రెండు విడతల్లో మిగతా.. 2లో

# ప్రశాంత్ కిషోర్.. జన్ సురాజ్ పార్టీ

- అక్టోబర్ 2న ప్రారంభం
- పార్టీకి నాయకత్వం వహించను
- పార్టీ సభ్యుల నుంచే నాయకులను ఎన్నుకుంటా
- లక్ష మంది ఆఫీస్ బేరర్లతో తన పార్టీ ప్రారంభం
- జన్ సూరాజ్ ప్రచారం సందర్భంగా ప్రశాంత్ కిషోర్



పాట్నా,మహానాడు:
బీహార్ వేదికగా మరో పార్టీ రాబోతోంది. ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ కొత్త రాజకీయ పార్టీని ప్రారంభించబోతున్నారు. అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజున 'జన్ సురాజ్' పేరుతో పార్టీని స్థాపించబోతున్నట్లు ఆయన ఆదివారం వెల్లడించారు.
లక్ష మంది ఆఫీస్ బేరర్లతో తన పార్టీ ప్రారంభం అవుతుందని వెల్లడించారు. పాట్నాలోని బాపు సభా ఘర్‌లో జన్ సూరాజ్ ప్రచారం సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 2న పార్టీని ప్రారంభిస్తున్నామని చెప్పారు.

తాను జన్ సురాజ్ పార్టీకి నాయకత్వం వహించనని, పార్టీ సభ్యుల నుంచే నాయకులను మిగతా.. 2లో

## రాజకీయాలకు అతీతంగా పాఠశాల విద్య

# అకడమిక్ క్యాలెండర్!



- నాయకుల బొమ్మలు, పార్టీల రంగులు లేకుండా రూపకల్పన
- ఆగస్టులో స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీల ఎన్నికలకు ఆదేశం
- కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో పోస్టుల భర్తీకి మంత్రి గ్రీన్ సిగ్నల్
- అకడమిక్ క్యాలెండర్‌ను విడుదల చేసిన మంత్రి నారా లోకేష్

అమరావతి,మహానాడు:
రాష్ట్రంలో పాఠశాల విద్యాశాఖకు సంబంధించిన 2024-25 అకడమిక్ క్యాలెండర్ ను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సోమవారం విడుదల చేశారు. గతానికి భిన్నంగా ముఖ్యమంత్రి, మంత్రి ఫోటోలు లేకుండా రాజకీయాలకు అతీతంగా స్కూల్ అకడమిక్ క్యాలెండర్ ను రూపొందించారు.


ఉండవల్లి నివాసంలో పాఠశాల విద్య శాఖ ఉన్నతాధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... ప్రభుత్వ విద్యాలయాలు రాజకీయాలకు అతీతంగా ఉండాలన్నది ప్రభుత్వ లక్ష్యమని, ఎటువంటి రాజకీయ జోక్యాన్ని అనుమతించబోమని స్పష్టం చేశారు. టీచర్లు, విద్యార్థులకు ఇచ్చే శిక్షణ దీపికల్లో సైతం మిగతా.. 2లో

# కాంగ్రెస్ జమానాలోనే హైదరాబాద్‌కు నిరంతర విద్యుత్



- రాజ్యాంగంలో లేని ప్రత్యేక మినహాయింపు జైపాల్ రెడ్డి తెలంగాణకు ఇప్పించారు
- తెలంగాణ రాష్ట్రాన్ని చీకట్లు కమ్మకుండా చేశారు
- కేసీఆర్ ఏలుబడిలో సోలార్ పవర్ కేవలం ఒక మెగావాట్ మాత్రమే
- బీహెచ్‌ఈఎల్ నుంచి సివిల్ వర్క్స్ మొత్తం కేసీఆర్ బినామీలు, బంధువులు
- అందులో దాదాపు 8వేల కోట్ల కుంభకోణం
- భద్రాద్రి పవర్ ప్రాజెక్ట్ కట్టాల్సిన చోట కట్టలేదు
- 10వేల కోట్లు యాదాద్రిలో అంచనాలు పెంచారు. అవి ఎవరి జేబుల్లోకి వెళ్లాయి?
- అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

2లో..



వంద ఎకరాల పంట పేపర్‌మిల్లు 'కృష్ణప్రభాసా'ర్పణం!

3లో



పిశాచి పాలనలో మూగబోయిన గొంతులకు నేడు స్వేచ్ఛ

3లో



సమస్యలు వింటూ... పరిష్కారం దిశగా...

3లో



మదనపల్లి ఫైల్స్ దోషులను వదలిపెట్టం

7లో

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ మంగళవారం 30, జులై 2024



# రాజకీయాలకు అతీతంగా పాఠశాల విద్య అకడమిక్ క్యాలెండర్!

(మొదటిపేజీ తరువాయి..)

మంత్రి సందేశం, ఫోటోలు, పార్టీ రంగులు ఉండరాదని ఆదేశించారు.

స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీల పదవీకాలం జులైతో పూర్తయినందున ఆగస్టులో మేనేజ్ మెంట్ కమిటీల ఎన్నికలు పూర్తిచేయాలని అన్నారు.

పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత, మౌలిక సదుపాయాల మెరుగుదల పర్యవేక్షణ బాధ్యతను పేరెంట్స్ కమి టీలకు అప్పగించాలని సూచించారు. ప్రభుత్వ స్కూళ్లలో టాయ్ లెట్స్ నిర్వహణ మెరుగుపర్చాలని, ఇందుకు అవసరమైన కెమికల్స్, ఉపకరణాల కొనుగోలుకు తక్షణమే టెండర్లు పిలవాలని ఆదేశించారు.

సీబీఎస్ఈ స్కూళ్ల పనితీరుపై సుదీర్ఘంగా చర్చించిన మంత్రి లోకేష్ త్వరలో తదుపరి రూట్ మ్యాప్ ప్రకటిస్తామని చెప్పారు. కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన మంత్రి లోకేష్, విధివిధానాలు ఖరారు చేయాల్సిందిగా సూచించారు. సమా వేశంలో స్కూల్ ఎడ్యుకేషన్ కార్యదర్శి కోన శశిధర్, డైరక్టర్ విజయరామరాజు, రాష్ట్ర సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ డైరక్టర్ బి.శ్రీని వాసరావు పాల్గొన్నారు.

# ఆగస్టు 15 నుంచి అన్న క్యాంటీన్లు

(మొదటిపేజీ తరువాయి..)

ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. 2014-19లో తెలుగు దేశం పార్టీ హయాంలో రూ.5కే పేదలకు భోజనం అందించడానికి అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. గత ప్రభుత్వం ఈ క్యాంటీన్లను మూసి వేసింది.. ఈ భవనాలను వార్డు సచివాలయాలు, మున్సిపల్ కార్యాలయాలకు కేటాయించింది. మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో వీటిని తిరిగి తెరవడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

క్యాంటీన్ల భవనాలకు మరమ్మతులు చేసి, వాటిలో సౌకర్యాలు కల్పించేందుకు ఇప్పటికే ప్రభుత్వం నిధులు విడుదల చేసింది.

# డిప్యూటీ కలెక్టరు పోస్టు.. ఒక్కొరికి ఒక్కోలా!

(మొదటిపేజీ తరువాయి..)

సభ్యులను పరామర్శించడం!

ఐఏఎస్-ఐపిఎస్ అధికారులు వివిధ సందర్భాల్లో మృతి చెందినప్పుడు, వారి కుటుంబసభ్యుల విద్యార్హత బట్టి ఉద్యోగాలివ్వడం రివాజు. ఉన్నతవిద్య అభ్యసించిన వారికి, డిప్యూటీ కలెక్టర్ పోస్టింగులు ఇచ్చిన సందర్భాలు కోకొల్లలు. కానీ పీజీ చదివిన ఐఏఎస్ అధికారి రమామణి కొడుకు సుభాష్ హరిహరరామచంద్రశర్మకు మాత్రం, నాటి జగన్ సర్కారు డిప్యూటీ తహశీల్దార్ పోస్టు మాత్రమే ఇచ్చింది. అంటే గ్రూపు-2 ఏ అన్నమాట. అది కూడా ఆమె మరణించిన రెండేళ్ల తర్వాత!

అది కూడా ఎప్పుడంటే.. ప్రవీణుడు సీఎం పేషీ నుంచి వెళ్లిన తర్వాత.. చెప్పులు పూర్తిగా అరిగిపోయిన తర్వాత ముత్యాలరాజు జాలిపడి దయతో ఇచ్చిన పోస్టింగ్. మరి మృతిచెందిన ఐఏఎస్-ఐపిఎస్ కుటుంబసభ్యులకు డిప్యూటీ కలెక్టర్ పోస్టింగులు ఇవ్వలేదా అంటే.. బోలెడుమందికి ఇచ్చారు. ఇప్పుడు వాళ్లంతా ఐఏఎస్‌లయి, కలెక్టర్లుగా కూడా పనిచేస్తున్నారు. మరి రమామణి కొడుక్కి ఎందుకివ్వలేదంటే.. పాలకుల దయ. బాధితుల ప్రాప్తం! జగన్ జమానాలో జరిగిన ఇదో వైచిత్రి.

రమామణి. విజయవాడలో వాణిజ్యపన్నుల శాఖలో ఒక ఐఏఎస్ అధికారి. అప్పట్లో ప్రవీణ్ ప్రకాష్ అనే 'మతి స్థిమితంగా బాగా ఉన్న' సీనియర్ ఐఏఎస్ అధికారి, సీఎంఓలో ముఖ్య కార్యదర్శిగా ఉండేవారు. ఆయన ఢిల్లీ పర్యటనలో కార్లు, ఇతర వ్యవహారాలకు అయిన ఖర్చుల బిల్లులు, రమా మణి క్లియర్ చేయాల్సి ఉంటుంది. అసలు సీఎంఓలో ఉండే సారు, ఆమెకు బిల్లులు ఎందుకు పంపారంటే.. ఏ శాఖలో డబ్బులుంటే ఆ శాఖకు ఆయన బిల్లులు పంపేవారట. అయితే అవి నిబంధనల మేరకు లేనందున, ఆమె ఆ బిల్లులను క్లియర్ చేయలేదు. అది ప్రవీణ్ సారుకు నచ్చలేదు.

సీఎంఓలో తిష్టవేసి, అప్పటి సీఎస్ ఎల్వీఎస్ ఇవ్వాల్సిన ఉత్తర్వులు కూడా ప్రకాష్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఎల్వీని అవమానకర తీరిలో సాగనంపి, నీలం సహానీని సీఎస్‌గా తెచ్చుకున్నారు. టీడీపీ సర్కారు వచ్చిన వెంటనే ఆగమేఘాలపై వీఆర్ఎస్ తీసుకుని జంపయిన ప్రవీణ్ సార్ హవా.. జగనన్న జమానాలో మామూలుగా కాదు. ఒక రేంజ్‌లో ఉండేది. సారు సాయంత్రం సచివాలయంలో టక్ చేసుకుని వాకింగ్ చేస్తూ డిక్టేట్ చేస్తుంటే.. వెనుక ఉన్న నలుగురు సిబ్బంది చేతిలో లాప్‌టాప్ పట్టుకుని, సారు చెప్పేది రాసుకుని, అక్కడికక్కడే ఉత్తర్వులిచ్చేంత హవా ఆయనది. సరే ఇదంతా తెలిసిందే.

టీడీపీ సర్కారు అధికారంలోకి వస్తే.. సారుకు మూడుతుందని పాపం చాలామంది 'పిచ్చి తమ్ముళ్లు' భ్రమపడ్డారు. కానీ సారు నాకిక ఉద్యోగం చేసే మూడ్ లేదు. నాకు వీఆర్ఎస్ ఇప్పించమని దరఖాస్తు చేసుకోవడం.. దయగల సీఎస్ వెంటనే దానిని ఆమోదించడం చకచకా జరిగిపోయింది. మీది తెనాలి మాది తెనాలి అన్నట్లు.. ఎంతైనా ఐఏఎస్‌లంతా ఒకటే. ఎటొచ్చీ ఐపిఎస్‌లకే ఆ ఐక్యత లేదు.

23 మంది వైసీపీ ఎమ్మెల్యేలను టీడీపీలో చేర్పించారన్న ఒకే ఆరోపణలతో జగన్ సర్కారు.. ఐపిఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు, ఐఏఎస్ అధికారి సతీష్‌చంద్రకు చాలా కాలం పోస్టింగ్ ఇవ్వలేదు. అయితే కొద్దినెలలతర్వాత సతీష్‌చంద్రకు మంచి పోస్టింగ్ ఇచ్చిన జగన్ సర్కారు, ఐపిఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావుకు మాత్రం పోస్టింగ్ ఇవ్వకపోగా.. ఏకంగా రెండుసార్లు సస్పెండ్ చేసింది. అట్లుంటది ఐఏఎస్‌ల ఐకమత్యం. అది వేరే విషయం.

సరే..సీఎంఓలో ఉన్న సారు.. తన బిల్లులు క్లియర్ చేయని రమామణిని అక్కడి నుంచి తప్పించి, జీఏడీలో రిపోర్టు చేయమని ఆదేశించారు. అలా ఆమె నాలుగునెలలు పోస్టింగ్ కోసం చకోరపక్షిలా ఎదురుచూసింది. అటు జీతం రాక ఇబ్బందిపడాల్సిన పరిస్థితి. దానితో తనకు పోస్టింగ్ ఇవ్వాలని, ఆమె సారును ఎన్నిసార్లు కలిసి ప్రాధేయపడినా సారు కనిక రించలేదు. ఇక తనకు పోస్టింగు ఇవ్వరన్న మానసికవ్యథతో రమామణి మంచం పట్టారు.

అప్పుడే కరోనా సీజన్ ఉధృతంగా ఉంది. రోజూ కుటుంబ సభ్యుల ముందు తనకు జరిగిన అన్యాయం, ప్రవీణ్‌సారు వేధింపుల గురించి చెప్పి భోరున ఏడ్చేవారట. ఆ మానసికక్షోభ ఆమె ఆరోగ్యాన్ని కుంగదీసిన ఫలితంగా, మరణానికి కారణమయింది. అయితే.. రమామణి మృతి చెందారన్న విషయం తెలుసుకున్న ప్రవీణ్ సారు, ఆసుపత్రికి వెళ్లి ఆమె భౌతికకాయం చూసి నివాళి అర్పించడమే విచిత్రం. ఆ సమయంలో ఉద్యోగసంఘ నేత కెఆర్ సూర్యనారాయణ ఆందోళనకు దిగేందుకు సిద్ధమవగా, రమారాణి కుటుంబసభ్యులు నచ్చచెప్పడంతో, ఆయన ఆ ఆలోచన మానుకున్నారు.

ఇక అప్పటినుంచే రమామణి కుటుంబానికి మరిన్ని కష్టాలు మొదలయ్యాయి. కుటుంబాన్ని పోషించే భార్య మర ణించడంతో, ఆ భారం ఆమె కుటుంబసభ్యులపై పడింది. భర్త మురళీమోహన్ సాధారణ న్యాయవాది. కొడుకు సుభాష్ పీజీ చేసిన నిరుద్యోగి. దానితో తన కుమారుడికి ఉద్యోగం ఇవ్వాలని, భర్త మురళీమోహన్ సర్కారుకు అర్జీ పెట్టుకున్నారు. అది రెండేళ్లు అధికారుల చెత్తబుట్టలో సుఖనిద్రపోయింది. రెండేళ్ల తర్వాత సీఎంఓ అధికారి ముత్యాలరాజు కరుణించి, రమామణి కొడుకు సుభాష్‌కు డిప్యూటీ తహశీల్దారు ఉద్యోగం ఇచ్చారు. అంటే గ్రూప్ 2-ఏ ఉద్యోగమన్నమాట. అది కూడా రమామణి చనిపోయిన రెండేళ్ల తర్వాత.

నిజానికి రమామణి కొడుకు విద్యార్హత ప్రకారం, అందరిలా డిప్యూటీ కలెక్టర్ పోస్టింగ్ ఇవ్వాలి. గతంలో రాగ్యానాయక్ మరణిస్తే, ఆయన రెండో కుమారుడికి ఆర్డీఓ ఉద్యోగం ఇచ్చారు. ఐఎఫ్ఎస్ అధికారి వెంకటేశ్వర్లు రోడ్డు ప్రమాదంలో మృతి చెందితే, భార్య స్వర్ణలతకు డిప్యూటీ కలెక్టర్ ఉద్యోగం ఇచ్చారు. గుంటూరు కలెక్టర్ నాగార్జున క్యాన్సర్‌తో మృతి చెందితే, ఆయన భార్య సుధ కోరిక మేరకు ప్రభుత్వ లెక్చరర్ ఉద్యోగం ఇచ్చారు.

ఐపిఎస్ అధికారి పరదేశీనాయుడు చనిపోతే, ఆయన భార్య రేఖారాణికి ఆమె విద్యార్హత ప్రకారం జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం ఇచ్చి, రెండేళ్ల తర్వాత గ్రూప్-1 హోదా ఇచ్చారు. మరో ఐపిఎస్ అధికారి ఉమేష్‌చంద్ర చనిపోతే ఆయన భార్య నాగరాణికి ఆర్డీఓ ఇచ్చి, తర్వాత గ్రూప్-1 హోదా ఇచ్చారు. కానీ ఐఏఎస్ అధికారి రమామణి కొడుకుకు మాత్రం డిప్యూటీ తహశీల్దారు ఇవ్వడానికి కారణం.. ఆమె కుటుంబం కోసం సిఫార్సు చేసేవారెవరూ లేకపోవడమే. అయితే రమామణి కొడుక్కు డిప్యూటీ కలెక్టర్ పోస్టింగ్ ఇవ్వాలని అప్పటి ఐఏఎస్ అసోసియేషన్ కూడా సిఫార్సు చేసినా, దానిని ఎవరూ పట్టించుకోలేదు.

'నా భార్య రమామణికి పోస్టింగ్ ఇవ్వకుండా మానసికంగా వేధించిన ప్రవీణ్ ప్రకాష్ గురించి తను మాకు రోజూ చెప్పి ఏడ్చేది. ప్రవీణ్ ప్రకాష్ ఇచ్చిన బిల్లులు మంజూరు చేయకపోవడమే తాను చేసిన తప్పని విలపించేది. ఇక నాకు పోస్టింగ్ రాదని దిగులుపడేది. ఆ దిగులుతోనే చనిపోయింది. నేను టీడీపీకి చె ందిన దాన్నని ప్రవీణ్ ప్రకాష్ రిపోర్టులో రాశాడని చెప్పి బాధపడేది. అసలు మాకు రాజకీయాలతో ఏం సంబంధం? ఎవరైనా అలా రాస్తారా? మాకు జరిగిన అన్యాయం గురించి ఢిల్లీ బీజేపీ నేత పురిఘళ్ల రఘురాం, సిరిపురపు శ్రీధర్‌శర్మ మీడియాలో కూడా మాట్లాడారు. మాకు అండగా నిలబడ్డారు. అయినా మా కుటుంబానికి ఎవరూ న్యాయం చేయలేదు. నా భార్య చనిపోయిన తర్వాత ప్రవీణ్‌ను కలసి న్యాయం చేయాలని కోరితే.. నీ కులం నేతలను పట్టుకుని చేయించుకోమని సలహా ఇచ్చారు. ఈ ప్రభుత్వమైనా మాకు న్యాయం చేయాలి.

గతంలో అందరికీ ఇచ్చినట్లే నా కుమారుడికీ డిప్యూటీ కలెక్టర్ ఇవ్వమని కోరుతున్నా'నని, రమామణి భర్త మురళీ మోహన్ అభ్యర్థించారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం దీనిపై ఎలా స్పందిస్తో చూడాలి!

# త్వరలో రాజముద్రతో పాసు పుస్తకాలు

(మొదటిపేజీ తరువాయి..)

వరకు ప్రజా సొమ్ము వృథా అవుతుందని గుర్తించారు. ఆ గ్రానైట్ రాళ్లను ఎలా ఉపయోగించుకోవచ్చు.. వాటితో ఏం చేయాలో చూడమని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.

## రూట్ మ్యాప్ సిద్ధం

జిల్లాల వారీగా ఏ మేరకు భూములు అక్రమంగా అన్యాక్రాంతం అయ్యాయో లెక్కలు తీయాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు.రెవెన్యూ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్ పి సిసోడియా, సిసిఎల్ఎ ఆయా జిల్లాల్లో పర్యటించి సమాచార సేకరణకు రూట్ మ్యాప్ సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. 22ఏ నుంచి ఫ్రీహోల్డ్ అయిన భూమిని రిజిస్ట్రేషన్ల దగ్గర మరోసారి పరిశీలించి వాటిలో నిజమైన లబ్ధిదారులు ఎంతమంది ఉన్నారో తేల్చాలని సీఎం ఆదేశించారు.

## భూ సమస్యలపైనే అధిక ఫిర్యాదులు: మంత్రి అనగాని సత్య ప్రసాద్

రెవెన్యూ శాఖలో జరిగిన అక్రమాలు, ప్రభుత్వం తీసుకునే చర్యలపై మంత్రి అనగాని సత్య ప్రసాద్ మీడియాకు వెల్లడించారు. "రాష్ట్రంలో ఎక్కడ చూసినా భూ సమస్యలపైనే ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయి. వైసీపీ ప్రభుత్వంలో భూములను అడ్డుపెట్టుకొని దోపిడీ చేశారు. జగన్ ప్రభుత్వ అక్రమాలపై ఈ రోజు సీఎం చంద్రబాబు నేతృత్వంలో సుదీర్ఘంగా సమీక్షించాం. మదనపల్లి ఫైళ్లు ఎంత దారుణంగా ఉన్నాయో చూశాం. వైసీపీ ప్రభుత్వంలో రాజకీయ నాయకుల చేతుల్లో అధికారులు కీలుబొమ్మలుగా ఉన్నారనే విషయం మా దృష్టికి వచ్చింది. అధికారుల నిర్లక్ష్యంతో రెవెన్యూ కార్యాలయాలకు భద్రత లేకుండా పోయింది. ఈ విషయంపై ప్రభుత్వ కార్యదర్శి అక్కడికి వెళ్లి మరీ అధ్యాయనం చేశారు.

మదనపల్లికి అధికారులు వెళ్లినప్పుడు ప్రజలు భారీగా తరలి వచ్చి ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం ఉన్న ఆర్డీవో, అంతకు ముందు ఉన్న ఆర్డీవోతోపాటు గౌతమ్‌ను కూడా సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నాం. ఎన్ని ఎకరాల భూమిని 22ఏ లో పెట్టారు ఎన్ని తొలగించారు... దాని ద్వారా ఎవరికి లబ్ధి కలిగింది ఆ లెక్కలను కూడా తీయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ల్యాడ్ గ్రాబింగ్ యాక్ట్ పైనా పూర్తిస్థాయిలో అధ్యయనం చేయాలని నిర్ణయం తీసుకున్నాం" అని మంత్రి అనగాని సత్య ప్రసాద్ స్పష్టం చేశారు.

## పాస్ పుస్తకాల్లో జగన్ ఫొటో ఎందుకు?

"గతంలో ఏపీలో కూడా ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ ఉండేది దాన్ని అధ్యయనం చేసి గుజరాత్‌లో యాక్ట్ తీసుకువచ్చారు... ఇప్పుడు మేము అధ్యయనం చేసి ఆ చట్టాన్ని ప్రజలకు మేలు చేసేలా నిర్ణయిస్తాం. ప్రైవేటు వ్యక్తులకు దోచిపెట్టిన భూముల వివరాలను వెంటనే అందించాలని సీఎం ఆదేశించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సెంట్రల్ ప్రోగ్రాంను అడ్డం పెట్టుకొని తన పేరుతో వాటిని రాయించుకున్నారు.

ఆయన పేరుతో ఉన్న సర్వే రాళ్లను ఎలా ఉపయోగించాలో పరిశీలిస్తాం. 78 లక్షల రాళ్లపై మాజీ సీఎం పేర్లు తీయాలంటే రూ.15కోట్లు ఖర్చవుతుంది. పాస్ పుస్తకాల్లో జగన్ ఫొటో ఎందుకు వేశారో అర్థం కావడం లేదు. ఇకపై క్యూఆర్ కోడ్‌తో పాటు భూమికి ఎలా వెళ్లాలో దారి కూడా చూపేలా ఇప్పుడు పాస్ పుస్తకం ఇస్తాం. 22 ఏలో చేసిన తప్పులను కప్పిపుచ్చేలా మదనపల్లి ఫైళ్ల సంఘటన జరిగింది. విశాఖపట్నం, ఉమ్మడి చిత్తూరు, నెల్లూరు, ఒంగోలులో వైసీపీ ప్రభుత్వంలో జరిగిన అవకతవకలను పరిశీలించి ముఖ్యమంత్రి చంద్రబాబు అవసరమైన చర్యలు తీసుకుంటారు" అని మంత్రి అనగాని సత్య ప్రసాద్ పేర్కొన్నారు.

## మదనపల్లి ఫైల్స్‌పై..

"మదనపల్లి సంఘటన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల కాలేదు. రెవెన్యూ శాఖ స్పెషల్ సీఎస్ సిసోడియా సమగ్రంగా దర్యాప్తు చేస్తున్నారు. 100శాతం అక్కడ షార్ట్ సర్క్యూట్ అయ్యే అవకాశం లేదు. తప్పు చేసిన వారు ఎంతటి వారైనా వదిలేది లేదు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అయినా, జగన్మోహన్ రెడ్డి అయినా వదిలిపెట్టే ప్రసక్తి లేదు" అని మంత్రి అనగాని సత్యప్రసాద్ హెచ్చరించారు.

# తప్పు చేసిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టను!

(మొదటిపేజీ తరువాయి..)

ఇచ్చారు కూడా. తప్పు చేసిన వారిని వదిలిపెడితే అదొక అలవాటుగా మారిపోతుందన్నారు. అందుకే చట్టపరంగా వారిని కచ్చితంగా శిక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని చంద్రబాబు అన్నారు. విధ్వంస, కక్ష రాజకీయాలకు దూరంగా ఉండాలని టీడీపీ శ్రేణులకు ఈ సభావేదికగా హెచ్చరించారు. అంతేకాదు.. పదవి వచ్చిందని విర్రవీగొద్దని వినయంగా మాత్రమే ఉండాలని ఈ ఎన్నికల్లో గెలిచిన ఎమ్మెల్యేలకు చంద్రబాబు సూచించారు. కాగా.. ఎన్నికల్లో, ఫలితాల తర్వాత ఏపీలో జరుగుతున్న గొడవల నేపథ్యంలో చంద్రబాబు ఈ వ్యాఖ్యలు చేసినట్లుగా తెలుస్తోంది.

'ముఖ్యమంత్రిగా మళ్లీ గౌరవ సభలో అడుగుపెడతాననే శపథాన్ని ప్రజలు గౌరవించారు. ప్రజల గౌరవాన్ని నిలబెడుతూ మళ్లీ గౌరవ సభ నిర్వహిద్దాం. పోలవరం పూర్తితో చేయడంతో పాటు నదుల అనుసంధానం ద్వారా ప్రతీ ఎకరాకు నీరివ్వొచ్చు. పోలవరం పూర్తి చేసే దిశగా ప్రతీ ఒక్కరం కృషి చేద్దామన్నారు.

మాకు హోదా అనేది సేవ కోసమే. మేము కూడా సామాన్య మనుషులమే. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించొద్దు. ఐదు నిమిషాల ఆలస్యం అయినా పర్వాలేదు. సిగ్నల్ సిగ్నల్ మధ్య 1 నిమిషం ఉంటే చాలు. మళ్లీ చెబుతున్నా.. నా కాన్వాయ్ వెళ్లేటప్పుడు ట్రాఫిక్ అస్సలు ఆపొద్దు. ప్రజలు ఇబ్బంది పడే విధంగా రూల్స్ మార్చవద్దు అని చంద్రబాబు పోలీసులకు కీలక సూచనలు చేశారు.

# ప్రశాంత్ కిషోర్.. జన్ సురాజ్ పార్టీ

(మొదటిపేజీ తరువాయి..)

ఎన్నుకుంటానని ఆయన చెప్పారు. మెరుగైన విద్య, ఉద్యోగాలు లేదా ఆరోగ్య సంరక్షణ కోసం బీహార్‌కు చెందిన తరువాతి తరం ప్రజలు, రాష్ట్రం వెలుపలకు వెళ్లకుండా ఉండేలా కృషి చేయాలని ప్రశాంత్ కిషోర్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాల కోసం మీరు కష్టపడాలని ప్రసంగంలో చెప్పారు. 2025లో జరిగే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ నాయకత్వం గురించి మాట్లాడుతూ.. ఏడుగురు సభ్యుల కమిటీ ఆగస్టు 15 నుంచి 20 వరకు పార్టీలోని 25 అత్యున్నత పదవులకు ఎన్నికలు నిర్వహిస్తుందని చెప్పారు. ఈ కమిటీలో సమస్తిపూర్ నుంచి డాక్టర్ భూపేంద్ర యాదవ్, బెగుసరాయ్ నుంచి ఆర్ఎన్ సింగ్, రిటైర్డ్ ఐఏఎస్ సురేశ్ శర్మ, సివాన్ నుంచి న్యాయవాది గణేష్ రామ్, తూర్పు చంపారన్ నుంచి డాక్టర్ నసీమ్, భోజ్‌పూర్ నుంచి రిటైర్డ్ ఐఏఎస్ అరవింద్ సింగ్, ముజఫర్‌పూర్ నుంచి స్వర్ణలతా సాహ్ని ఉంటారని కిషోర్ తెలిపారు.

# కాంగ్రెస్ జమానాలోనే హైదరాబాద్‌కు నిరంతర విద్యుత్

హైదరాబాద్, మహానాడు:

విద్యుత్ ఒప్పందాల విషయంలో సత్యహరిశ్చంద్రుడి తరువాత కేసీఆరే అన్నట్లు వారు మాట్లాడారు.ఛత్తీస్ ఘడ్, యాదాద్రి , భద్రాద్రి ఒప్పందాలపై వారే విచారణకు అడిగారు. వారి కోరిక మేరకే విచారణ కమిషన్ నియమించాం.కమిషన్ దగ్గరకు వచ్చి వివరాలు ఇవ్వాలని కోరితే కమిషన్ పైనే ఆరోపణలు చేశారు.

విచారణ కమిషన్ ముందు వాదన వినిపించకుండా కమిషన్ వద్దని కోర్టుకు వెళ్లారు. విచారణ కొనసాగించాల్సిందేనని సుప్రీం కోర్టు చెప్పింది. కానీ కొత్త కమిషన్ చైర్మన్ ను నియమించాలని చెప్పింది.విచారణ కమిషన్‌కు కొత్త చైర్మన్‌ను ఇవాళ సాయంత్రంలోగా నియమిస్తాం.

తెలంగాణకు వాళ్లే ఏదో కొత్త వెలుగులు తెచ్చినట్లు మాట్లాడుతున్నారు. వైఎస్ హయాంలో తీసుకున్న నిర్ణయాలతోనే హైదరాబాద్ నగరానికి నిరంతర విద్యుత్. ఏ ప్రాంతంలో విద్యుత్ ఉత్పత్తి చేస్తే ఆ ఆస్తులు సంబంధిత ఆస్తులు ఆ రాష్ట్రానికే చెందుతాయని చట్టం ఉంది. కానీ ఉత్పత్తి ప్రాతిపదికన కాకుండా, వినియోగ ప్రాతిపదికన విభజన జరగాలని ఆనాడు జైపాల్ రెడ్డి కేంద్రాన్ని ఒప్పించారు. రాజ్యాంగంలో లేని ప్రత్యేక మినహాయింపు తెలంగాణకు ఇప్పించారు. 53.46శాతం తెలంగాణకు, 46.54 శాతం ఏపీకి విద్యుత్ పంపిణీ చేసేలా జైపాల్ రెడ్డి తీవ్రంగా కృషి చేశారు.తెలంగాణ రాష్ట్రాన్ని చీకట్లు కమ్మకుండా చేశారు.

ఆనాడు కేసీఆర్ ఎలా సభను తప్పుదోవ పట్టించారో 2015 రికార్డులు తీయండి. ఆనాడు నేను సభలో మాట్లాడితే నన్ను సభ నుంచి మార్షల్స్ తో బయటకు పంపించారు. సోలార్ ప్రాజెక్ట్ గురించి గొప్పగా చెబుతున్నారు. అవి ప్రయివేటు కంపెనీలు ఉత్పత్తి చేస్తున్నాయి. వీళ్ల ఏలుబడిలో సోలార్ పవర్ కేవలం ఒక మెగావాట్ మాత్రమే. పవర్ ప్లాంట్స్ కు సంబంధించి ఎలక్ట్రో మెకానికల్ వర్క్, సివిల్ వర్క్ కాంట్రాక్టు విషయంలో వీళ్ల తెలివి ప్రదర్శించారు.గంపగుత్తగా బీహెచ్ఎల్ కాంట్రాక్టు అప్పగించారు.

బీహెచ్ఈఎల్ నుంచి సివిల్ వర్క్స్ మొత్తం వీళ్ల బినామీలు, బంధువులు, అనుయాయులకు ఇచ్చారు. అందులో వేలకోట్ల ఫ్రాడ్ జరిగింది. విచారణలో అంతా బయటపడుతుందనే ప్రజలను తప్పుదారి పట్టించాలని చూస్తున్నారు. 2400 మెగావాట్ల విద్యుత్ ప్లాంటుకు టెండర్ వేస్తే సూపర్ క్రిటికల్ టెండర్ పిలిస్తే కొరియన్, బీహెచ్ఈఎల్, మరో కంపెనీ పాల్గొన్నాయి. అక్కడ 18శాతం లెస్ కు బీహెచ్ఈఎల్ పనులు దక్కించుకుంది.

ఇక్కడ కూడా 18శాతం లెస్ కు పనులు చేసే అవకాశం ఉన్నా.. ప్రాజెక్టును నామినేషన్ పై బీహెచ్ఈఎల్ కు అప్పగించారు. అందులో దాదాపు 8వేల కోట్లు కుంభకోణం జరిగింది. భద్రాద్రి పవర్ ప్రాజెక్టు విషయంలో సబ్ క్రిటికల్ టెక్నాలజీ తో గుజరాత్ లోని ఇండియా బుల్స్ కంపెనీకి కాంట్రాక్టు ఇచ్చారు సూపర్ క్రిటికల్ టెక్నాలజీ ఉపయోగించాలని చట్టంలో ఉన్నా ఉల్లంఘించారు. ఇండియా బుల్స్ నుంచి వెయ్యి కోట్లు మెక్కి కాలం చెల్లిన సబ్ క్రిటికల్ టెక్నాలజీ ఉపయోగించారు. భద్రాద్రి పవర్ ప్రాజెక్ట్ కట్టాల్సిన చోట కట్టలేదు. వీళ్ల నిర్వాకంతో 16 మంది అధికారులు విచారణ ఎదుర్కోవాల్సిన పరిస్థితి వచ్చింది. రెండేళ్లలో పూర్తి కావాల్సిన పనులు ఎనిమిదేళ్లుగా కొనసాగుతున్న పరిస్థితి.

వారి కోరిక మేరకే విచారణ కమిషన్ ఏర్పాటు చేశాం.దొరికి పోయామని అర్థమైంది కాబట్టే కమిషన్ పై ఆరోపణలు చేశారు. కావాలన్నది వాళ్లే... సెగ తగలగానే వద్దన్నది వాళ్లే. తిన్నింటి వాసాలులేక్కబెట్టే లక్షణాలు మాకు లేవు.మీ వాదన ఏంటో కమిషన్ ముందు చెప్పండి.సాయంత్రానికల్లా విచారణ కమిషన్ కు కొత్త చైర్మన్ ను నియమిస్తాం.విచారణ కమిషన్ విషయంలో సుప్రీం కోర్టు తీర్పును కూడా వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు.

కమిషన్‌ను రద్దు చేయాలని కోరుతూ వాళ్లు కోర్టుకు వెళ్లారు.అందుకు చైర్మన్ వైఖరిని కారణంగా చూపారు.కమిషన్ ను రద్దు చేయడం కుదరదని.. చైర్మన్ పై అభ్యంతరం ఉంటే చైర్మన్ ను మార్చాలని కోర్టు స్పష్టంగా చెప్పింది. కోర్టు కేసీఆర్ అభ్యర్థనను తిరస్కరించింది. 2015లో భద్రాద్రి పవర్ ప్రాజెక్టును రూ.7,290 కోట్ల అంచనా వ్యయంతో మొదలు పెట్టారు. 2017లో ప్రాజెక్టును పూర్తి చేస్తామన్నారు. కానీ అది 2022లో పూర్తి చేశారు..

ప్రాజెక్టు వ్యయం రూ.10,515 కోట్లకు పెంచారు. భద్రాద్రి ద్వారా ఒక మెగావాట్ ఉత్పత్తికి రూ.9కోట్ల73లక్షలు పడు తోంది. 25వేల కోట్ల అంచనా వ్యయంతో యాదాద్రి ప్రాజెక్టు ప్రారంభించారు.2020లోగా ప్రాజెక్టును పూర్తి చేస్తామన్నారు. కానీ 2024 వచ్చినా ప్రాజెక్టు పూర్తి కాలేదు. కానీ అంచనా వ్యయం రూ.34,548కి పెరిగింది. ఇది భవిష్యత్ లో రూ.40వేల కోట్లకు పెరిగే అవకాశం ఉంది. దాదాపు 10వేల కోట్లు యాదాద్రిలో అంచనాలు పెంచారు. అవి ఎవరి జేబుల్లోకి వెళ్లాయి? ఎన్టీపీసీ ద్వారా పర్ మెగావాట్ ఉత్పత్తికి 7కోట్ల 38లక్షలు, యాదాద్రి పవర్ ప్రాజెక్టు ద్వారా మెగావాట్ ఉత్పత్తికి 8కోట్ల 64 లక్షలు అవుతోంది. వీళ్లు ఎన్టీపీసీకి ధోఖా చేస్తే ఎన్టీపీసీలో విద్యుత్ ఉత్పత్తికి అనుమతించింది కాంగ్రెస్.కావాలంటే రికార్డులు ముందు పెడతాం.

2015 లో వాళ్లు చేసిన తప్పులను కప్పి పుచ్చుకునేందుకు 2023లో కేంద్రం తీసుకొచ్చిన నిబంధనను సాకుగా చెబుతున్నారు. సభను, ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో మంత్రి పదవుల కోసం వైఎస్, చంద్రబాబు దగ్గర ఊడిగం చేసింది మీరు.మీరు మా గురించి మాట్లాడుతున్నారా? తెలంగాణకు జరిగిన అన్యాయంపై, పాలమూరు వలసలపై ఆనాడు నేను అసెంబ్లీలో మాట్లాడా. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణపై నేను అసెంబ్లీలో ఎంత మాట్లాడానో... కేసీఆర్ పార్లమెంట్‌లో ఎంత మాట్లాడారో రికార్డులు తీయండి .ఇతరుల త్యాగాల పునాదులపై అధికారంలోకి వచ్చింది వీళ్లు.

జర్నలిస్ట్ పై కేసు పెట్టామని చెబుతున్న వీళ్లు... వారి పాలనలో ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టి ఆమె చానల్‌ను గుంజుకున్నారు. ఇప్పుడు ఆ జర్నలిస్ట్‌పై మొసలి కన్నీరు కారుస్తున్నారు. ఆడబిడ్డలను జైల్లో పెట్టినందుకే ఇప్పుడు ఆ పాపం అనుభవిస్తున్నారు. ఆనాడు నన్ను జైల్లో పెట్టినా నేను భయపడలేదు.అబద్ధాలు చెబితే నమ్మడానికి ప్రజలు అమాయకులు కాదు.

విద్యుత్ పై మీరు ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది. ఆగస్టు 1, 2న బీఆరెస్ పదేళ్ల పాలనపై చర్చకు సిద్ధం.మీరెంత అబద్ధాలు చెబితే నేను అంత నిజాలు చెబుతా.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 30, జులై 2024




## వంద ఎకరాల పంట పేపర్‌మిల్లు
# 'కృష్ణప్రభాసా'ర్పణం!

- వంద ఎకరాలను కలుషితం చేస్తున్న కృష్ణ ప్రభాస్ పేపర్ మిల్
- పేపర్ మిల్ నుంచి వెలువడిన అతి ప్రమాదకరమైన వ్యర్థాలు
- పంట పొలంలో ప్రమాదకరమైన వ్యర్థాలు
- నష్టపోయిన 100 ఎకరాల వరి పంట రైతులు
- తల్లడిల్లుతున్న పినపల్ల గ్రామ రైతాంగం

(జానకీదేవి, తణుకు)

**పినపల్ల:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజక వర్గం ఆలమూరు మండలం పినపల్ల గ్రామంలో కృష్ణ ప్రభాస్ పేపర్ మిల్లు నుంచి పారిశ్రామిక వ్యర్థాలు గ్రామంలో ఉన్న పంటలను నాశనం చేస్తున్నాయి. గ్రౌండ్ లెవెల్ వాటర్ ను కూడా కలుషితం చేస్తున్నాయి. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న పేపర్ మిల్లు యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు రైతులు కోరుకుంటున్నారు.







> "అది వందల ఎకరాల పంట భూమి. వరి పండిస్తున్న రైతులకు పేపర్‌మిల్లు కష్టంవచ్చిపడింది. ఆ మిల్లు వదిలే వ్యర్థాలన్నీ నేరుగా పొలాల్లోకి ప్రవహిస్తున్నాయి. ఫలితం.. ఒళ్లంతా కళ్లు చేసుకుని.. కాయకష్టం చేసి.. బోలెడు డబ్బు పెట్టుబడి పెట్టి పండించిన వరి.. కలుషితమవుతున్న విషాదం. ఇప్పుడు తమ జీవనాధారం నష్టపోతున్న ఆ రైతులకు న్యాయం చేసేదెవరు? సదరు పేపర్‌మిల్లుకు ముకుతాడేసేదెవరు? ఇదీ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం పినపల్ల గ్రామంలో కృష్ణప్రభాస్ పేపర్‌మిల్లు బాధిత రైతాంగం వేదన."

గొడ్డు కాలువలో పారిశ్రామిక వ్యర్థాలను కలిపేవారు. గత కొన్ని రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు కాలువ పొంగి.. గ్రామ ప్రజల పంట కాలవల్లో ప్రవహించింది. పేపర్ మిల్లు నుంచి అతి ప్రమాదకరమైన యాసిడ్ వేస్ట్ గుజ్జు.. సుమారు 100 ఎకరాల పైచిలుకు వరి పంట పొలాలు కలుషితమైనవి.

100 ఎకరంలో ఉన్న ఈ వరి పంట నాశనం అయిపోయి, కొత్త వరి పంట వేసుకునే పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వ అధికారులు వ్యవసాయ అధికారులు తక్షణ స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని.. పినపాల గ్రామ రైతులు నష్టపరిహారం కల్పించాలని.. పరిశ్రమ వ్యర్థాలు గ్రామంలోకి రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరారు.





## సమస్యలు వింటూ...
# పరిష్కారం దిశగా...

- బాధితుల నుంచి స్వయంగా వినతులు స్వీకరించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**మంగళగిరి,మహానాడు:**

సమస్యలు తెలుసుకునేందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరోసారి ప్రజల మధ్యకు వచ్చారు. సమస్యలు చెప్పు కొనేందుకు మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాల యానికి వచ్చిన బాధితులను స్వయంగా కలిసి వారి బాధలు విన్నారు. సోమవారం సాయంత్రం కేంద్ర కార్యాలయం ముందు వినతి పత్రాలు ఇచ్చేందుకు పెద్ద సంఖ్యలో వచ్చారు.

వైసీపీ నాయకుల కబ్జాలు, గత ప్రభుత్వంలో అన్యా యానికి గురైన ఒప్పంద ఉద్యోగులు, వివిధ వర్గాల ప్రజలు తమకు న్యాయం చేయాలంటూ పవన్ కళ్యాణ్‌కి వినతి పత్రాలు సమర్పిం చారు. సమస్యల సత్వర పరిష్కారానికి సంబంధిత విభాగాల అధికారులతో మాట్లాడుతానని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు.

బాధితులు చెప్పిన కొన్ని సమస్యలు ఇవి...

కాంట్రాక్ట్ విధానంలో పనిచేస్తున్న స్టాఫ్ నర్సులను తమను రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం కల్పించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఐదుగురు స్టాఫ్ నర్సులను నియమించేలా చూడాలని కోరారు. కాంట్రాక్ట్ నర్సింగ్ ఉద్యోగులకు బీమా కల్పించడంతో పాటు పరస్పర అంగీకార బదిలీలు అమలు చేయాలి అని విజ్ఞప్తి చేశారు.

వైసీపీ నాయకులు తన తండ్రికి చెందిన ఎకరన్నర భూమిని కబ్జా చేయడంతో పాటు సగానికి పైగా అమ్మేసి సొమ్ము చేసుకున్నారని శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలం భావరాజుపాలెంకు చెందిన కృష్ణవేణి అనే మహిళ పవన్‌కళ్యాణ్ దృష్టికి తీసుకొచ్చారు. తమ భూమి తమకు వచ్చేలా న్యాయం చేయాలని కోరారు.

తమ కుమారుడిని తన స్నేహితులే హత్య చేసి రోడ్డు మీద పడేశారని అయితే పోలీసులు దానిని అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసి క్లోజ్ చేశారని చోడవరానికి చెందిన





సోమాదుల కృప అనే మహిళ తెలిపారు. దీనిపై సమగ్ర విచారణ జరిపేలా పోలీసులను ఆదేశించాలని పవన్ కళ్యాణ్‌ని కోరింది.

విజయవాడ రాజరాజేశ్వరిపేటకు చెందిన పలువురు మహి ళలు తమకు సొంత ఇల్లు లేదని, రేషన్ కార్డు లేదని, ఒంటరి మహిళ పెన్షన్ రావడం లేదని పవన్‌కళ్యాణ్ విన్నవించుకున్నారు.

అంతకు ముందు విజయవాడలోని క్యాంపు కార్యాలయం దగ్గరా ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఏలూరు జిల్లా ద్వారకా తిరుమలకు చెందిన నిమ్మగడ్డ అనురాధ అనే మహిళ స్థానిక పంచాయతీలోని అవకతవకలపై ఆర్టీఐ ద్వారా సేకరించిన సమాచారాన్ని అందించారు. సీనియర్ సిటిజన్స్ తమ సమస్యలను వివరించారు.

# పిశాచి పాలనలో మూగబోయిన గొంతులకు నేడు స్వేచ్ఛ

- వినతులతో తమ గొంతులను వినిపిస్తున్న బాధితులు
- సమస్యలకు సత్వర పరిష్కారం చూపేలా చర్యలు చేపడుతున్న నేతలు
- నేడు వినతలు స్వీకరించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షురాలు పనబాక లక్ష్మి

**మంగళగిరి,మహానాడు:**

అతి నికృష్ట నీచ పిశాచి పాలనలో మూగబోయిన బాధితుల గొంతులకు నేడు స్వేచ్ఛ కలిగింది. పెద్దిరెడ్డి నుండి వైసీపీ పిల్ల సైకోల వరకు కొనసాగించిన దందాలు, దౌర్జన్యాలు, భూ ఆక్రమణలపై బాధితులు లబోదిబోమంటూ.. న్యాయం కోసం నేడు కూటమి నేతలు, అధికారుల వద్దకు క్యూ కడుతున్నారు.

అధికారం చేపట్టిన మొదటిరోజు నుండే ప్రజా సమ స్యలపై ప్రత్యేక ఫోకస్ పెట్టిన ప్రభుత్వం.. ప్రజల నుండి వినతుల స్వీకరణకు శ్రీకారం చుట్టింది. అందుకోసం ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ ను పెట్టింది. అంతే కాకుండా.. ప్రతి శనివారం నేరుగా సీఎం చంద్రబాబు నాయుడే ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను వింటున్నారు. మంత్రులు, నాయకులు ప్రతిరోజు ప్రజల నుండి వినతులు స్వీకరించి వారి సమస్యల




పరిష్కారానికి కృషి చేస్తున్నారు.

ఈమేరకు మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యా లయంలో... రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్ మరియు ఎన్ఆర్ఐ సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షురాలు పనబాక లక్ష్మి కేంద్ర కార్యాలయానికి వచ్చి అర్జీదారుల నుండి వినతులు స్వీకరించారు.

బూచోళ్ల భూదాహానికి... బకాసురుల అరాచకాలకు బలైన బాధితులు.. బటన్ నొక్కుడు మోసాలకు బలై అర్హులైనా లబ్ధి అందక నష్టపోయిన అభాగ్యులు. అధిక సంఖ్యలో తరలివచ్చి



నేడు తమ వినతులను కేంద్ర కార్యాలయంలో అందించారు. గత పాలకుల అక్రమాలపై కఠిన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. అర్హులమైనా తమకు న్యాయం జరగలేదని వారు వాపోయారు. సత్వరమే న్యాయం జరిగేలా చూడాలని ఆవేదనను వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్, పనబాక లక్ష్మి వారికి భరోసా కల్పిస్తూ... గత పాలకుల పాపాలకు బలైన బాధితులకు న్యాయం చేయడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ప్రతి ఒక్కరికి చట్టబద్ధంగా న్యాయం జరిగేలా చూస్తామని అర్జీదారులకు వారు హామీ ఇచ్చారు.

పేరేచర్ల తెల్లక్వారీ వర్కర్స్ లేబర్ కాంట్రాక్ట్ సహకార సంఘం వాళ్లు విజ్ఞప్తి చేస్తూ.. 2020లో క్వారీకి దరఖాస్తు చేసుకోని వంద కుటుంబాలు బతుకుతున్నాయని... దాన్ని పీవిఆర్ లాక్కున్నాడని.. దాంతో ఇళ్ల గడవకా.. పిల్లలను చదివించుకోలేక ఇబ్బంది పడుతున్నామని.. కావున తమ యందు దయఉంచి క్వారీ గ్రాంటును తిరిగి ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు.

శాంతిపురం మండలం కొలమడుగు పంచాయతీ, వేటగిరి కొత్తూరు గ్రామానికి చెందిన నాగరాజు భార్య శారద మాట్లా డుతూ... తమకు వారసత్వంగా వచ్చిన భూమిని అక్రమంగా ఆక్రమించుకున్నారంటూ.. అక్రమార్కుల ఆక్రమణ నుండి తమ భూమిని విడిపించాలని కన్నీటి పర్యంతం అయ్యారు.

మాచర్ల మండలానికి చెందిన బాణావత్ లక్ష్మానాయక్ టీడీపీ నేత కావడంతో తన పొలాన్ని వైసీపీ నేతలు లాక్కుని పొలంలోకి వెళితే చంపుతామని బెదిరిస్తున్నారని.. తన పేరు మీద ఉన్న పొలాన్ని నాటి ఎమ్మెల్యే పిన్నెల్లి సహకారంతో వైసీపీ నేతలు వారి పేరుమీదకు మార్చుకున్నారని. కావున దయవుంచి తనకు న్యాయం చేయాలని కోరుతున్నాడు.

నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ నియోజకవర్గం మల్లవేముల, పెద్దబోదనం గ్రామానికి చెందిన అబ్బాయిగారి చిన్న ఓబులమ్మ,



కుమారి, గాదె ఉపశనయ్య లు విజ్ఞప్తి చేస్తూ. తాము ఎస్సీలమని.. వైసీపీ నేతలు తమ భూమిలోకి అక్రమంగా ప్రవేశించి జేసీబీతో 30 మీటర్ల లోతు వరకు మట్టిని తొవ్వి అమ్ముకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలని కోరారు.

నాడు జోగి రమేష్ ఆదేశాలతో కృష్ణా జిల్లా పెడన నియోజకవర్గంలోని బుక్ కీపర్లను మార్చకుండా ఆపేశారని.. పెడన నియోజకవర్గంలో బుక్ కీపర్లు బహిరంగంగా 2024లో వైసీపీకి అనుకూలంగా పనిచేశారని.. వారిని మార్చాలని పోతన వెంకట లక్ష్మీ నరసింహస్వామి కోరు.

చిలకలూరిపేట కు చెందిన కోటేశ్వరమ్మ విజ్ఞప్తి చేస్తూ... తాను బతికి ఉండగానే.. చనిపోయినట్లు నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి తన ఆస్తిని కొట్టేశారని.. దయ ఉంచి ఈ అన్యాయా నికి సహకరించిన అధికారులు, దోపిడీదారులను కఠినంగా శిక్షించి తన ఆస్తి తనకు దక్కేలా చేయాలని నేడు గ్రీవెన్స్‌లో కోరారు.

తాళ్లూరు మండలం సోమవరపాడు గ్రామానికి చెందిన పోలా సుజాత తనకు భర్త లేదని తనను అక్రమంగా గంజాయి కేసులో ఇరికించి వేదిస్తున్నారని... తనను జైలుకు పంపి ఇబ్బంది పెట్టారని... తనకు ఇద్దరు పిల్లలు ఇన్నారని ఆరోగ్యం కూడా సరిగ్గాలేదని తనను పోలీసులు ఇబ్బంది పెడుతున్నారని వారి నుండి తనను ఆదుకోవాలని లేదంటే చావే శరణ్యమని మంత్రి, మహిళానేతల ముందు కన్నీరు పెట్టుకున్నారు. వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్యను వివరించి పరిష్కరించాలని వారు ఆదేశించారు.

గతంలో తమకు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు మంచి మనసుతో పౌల్ట్రీ ఫారాలను బ్రతుకుదెరువుకోసం ఇచ్చారని.. వర్షాల కారణంగా అవి కుప్ప కూలి నష్టపోయామని... వాటిపై అప్పులు కూడా పుట్టడం లేదని... వాటికి పక్కా రిజిస్ట్రేషన్ రికార్డులతో చిరస్థాయిగా




తమకు ఉండేలా పాస్ పుస్తకాలు ఇప్పించాలని విశాఖ జిలా ఆనందపురం, లొడగలవానిపాలెం గ్రామ పంచాయతీ చెందిన వారు విజ్ఞప్తి చేశారు.

ఔట్ సోర్సింగ్ ఉద్యోగం చేస్తున్న దివ్యాంగుల పెన్షన్లు 1/08/2022న తొలగించారని.. దివ్యాంగులపైనే ఆధారపడి వారి కుటుంబ పోషణ నడుస్తున్న ఇళ్లు చాలా ఉన్నాయని.. వైసీపీ తొలగించిన పింఛన్లను వెంటనే అమలు చేయాలని టీడీపీ వివిధ ప్రతిభ వందతుల ప్రధాన కార్యదర్శి పెండెం గాంధీ కోరారు. దివ్యాంగులకు ప్రత్యేక చట్టం అమలు చేసి 40% నుండి 100% ఉన్న విజువల్ ఛాలెంజ్ డ్ మరియు చెవిటి వారికి ఆర్టీసీలో రాయితీ కల్పిచాలని కోరారు.

తాను దివ్యాంగుడనని... తాను బీఏ చదువుకున్నా ఉద్యోగం రాలేదని... తాను బతికేందుకు శ్రీశైలం దేవస్థానంలో షాపు కేటాయించాలని నాగరాజారావు నేడు గ్రీవెన్స్ లో విజ్ఞప్తి చేశాడు.

MGNREGS సిబ్బందికి ప్రభుత్వ ఉద్యోగులకు అములు చేసిన 23% పీఆర్సీ ప్రకారం జీతాలు పెంపుదల మరియు ఉద్యోగ భద్రత కల్పించి తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ... అర్జీ ఇచ్చారు.

కొల్లి గంగరాజు తన భార్య విజయవాడకు చెందిన ఏజెంట్ కుమారి ద్వారా దుబాయ్ వెళ్లిందని... తన భార్య వెళ్లి 5 నెలలు అయినా ఒక్క సారి కూడా మాట్లడలేదని. ఏం జరిగిందో ఏమోనని ఆందోళనగా ఉందని.. ఏజెంట్ ను అడిగితే డబ్బులు కట్టమని బెదిరిస్తుందని.. దయచేసి తన భార్యను దూబాయ్ నుండి వెనక్కి రప్పించాలని విజ్ఞప్తి శారు.

అంతే కాకుండా వైసీపీ నేతలు పెట్టిన అక్రమ కేసులు, భూ సమస్యలు, నిరుద్యోగ సమస్యలు, దివ్యాంగ సమస్యలు, పింఛన్ సమస్యలు, ఆర్థిక సమస్యలు, ఫీజుల సమస్యలు, కారుణ్య నియామకాలు ఇలా అనేక సమస్యలతో వందలం మంది అర్జీ దారులు నేడు గ్రీవెన్స్‌కు పోటెత్తారు.

4

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ మంగళవారం 30, జులై 2024

## మూడు నెలల్లో టిడ్కో ఇళ్లకు మౌళిక వసతుల కల్పన

- ప్రస్తుతం సీఆర్డీయేలో ఒక్క పైసా కూడా లేదు
- గత ప్రభుత్వం టిడ్కో ఇళ్లను నాశనం చేసింది
- కారణం లేకుండానే టిడ్కో ఇళ్లను తగ్గించేసింది
- రాజధాని రైతులకు త్వరలోనే కౌలు డబ్బులు విడుదల చేస్తామని సీఎం చెప్పారు
- రాజధానిలో టిడ్కో ఇళ్ల పరిశీలన తర్వాత మీడియా తో మాట్లాడిన మంత్రి నారాయణ

**మందడం,మహానాడు:**

గత ప్రభుత్వం టిడ్కో ఇళ్లను నాశనం చేసిందని మున్సిపల్, పట్ట ణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి మహిళ తన కుటుంబంతో ఆనందంగా గడిపే లా టిడ్కో ఇళ్ల నిర్మాణం చేపట్టామని అన్నారు. గత ప్రభుత్వ నిర్వా కంతో ప్రజలు ఇబ్బందులు పడాల్సి వచ్చిందని ఆరోపించారు.

సోమవారం ఉదయం రాజధానిలోని టిడ్కో ఇళ్లను మంత్రి నారాయణ పరిశీలించారు. స్థానిక ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్, సీఆర్డీఏ కమిషనర్ కాటమనేని భాస్కర్,టిడ్కో ఎండీ సాయి కాంత్ వర్మ తో కలిసి మందడం,దొండపాడు గ్రామాల్లోని టిడ్కో ఇళ్లను పరిశీలించారు. నేరుగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. టిడ్కో గృహ సముదాయాలు పరిసరాలను పరిశీలించారు. మౌళిక వసతులు ఎంత మేర ఉన్నాయో పరిశీలించారు. దొండపాడులో టిడ్కో ఇళ్లను పరిశీలించిన తర్వాత మీడియా తో మంత్రి నారాయణ మాట్లాడారు.

2014 - 2019 మధ్యలో నిరుపేదల కోసం హై క్వాలిటీ ఇళ్లను నిర్మించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం నుంచి 7 లక్షల 1481 ఇళ్లకు అనుమతి తీసుకొచ్చినట్లు మంత్రి చెప్పారు. టిడ్కో ద్వారా ఇళ్లు నిర్మించేలా 5 లక్షలకు పాలనాపరమైన అనుమతులు జారీ చేశామని చెప్పారు. వీటిలో స్థలం ఉన్న చోట ముందుగా 4,54,704 ఇళ్లకు టెండర్లు పిలిచామని, మిగిలిన వాటికి స్థలం ఎంపిక చేయాలని కలెక్టర్లకు సూచించామన్నారు.

టెండర్లు పిలిచిన వాటిలో 3 లక్షల 13 వేల 832 ఇళ్లు నిర్మాణం ప్రారంభం కాగా....77 వేల 371 ఇళ్లు 90 నుంచి 100 శాతం పూర్తయినట్లు మంత్రి తెలిపారు. మరో 64,245 ఇళ్లు 50 నుంచి 75 శాతం,49,325 ఇళ్లు 25 నుంచి 50 శాతం పూర్తయ్యాయని చెప్పారు. ఇక లక్షా 22 వేల ఇళ్లు 10 నుంచి 25 శాతం లోపు గతంలోనే పూర్తయ్యాయని అన్నారు. మొత్తం ఇళ్లను



గత వైసీపీ ప్రభుత్వం 2 లక్షల 62 వేల 216 కు తగ్గించడమే కాక కేవలం లక్షా 67 వేల ఇళ్లు మాత్రమే పూర్తి చేసిందని విమర్శిం చారు. వీటిలోనూ 77 వేల ఇళ్లు తమ హయాంలో నిర్మాణం పూర్తి చేసినట్లు చెప్పారు.

టిడ్కో గృహాలు,కిటికీలు,తలుపులు అన్నీ హై క్వాలిటీతో ప్లాన్ చేశామన్నారు.గృహ సముదాయాలు వద్ద భూగర్భ డ్రైనేజీ,షాపింగ్ కాంప్లెక్స్,అంగన్వాడీ స్కూల్,కమ్యూనిటీ హాల్ ఉండేలా డిజైన్ చేశామన్నారు. 2019 లో వచ్చిన వైసిపి ప్రభుత్వం ఈ స్కీం ను పూర్తిగా నాశనం చేసిందని మండిపడ్డారు. రాజధానిలోని టిడ్కో గృహాల కు వచ్చే మూడు నెలల్లో పూర్తి స్థాయిలో మౌళిక వసతులు కల్పించేలా ముందుకెళ్తున్నమన్నారు.

వైసీపీ ప్రభుత్వం ప్రజలు కట్టిన ఇంటిపన్ను,నీటి పన్ను వంటి అన్ని రకాల పన్నుల ద్వారా వచ్చే ఆదాయం కూడా వాడేసిందన్న మంత్రి...ఆసియన్ ఇన్ఫ్రా బ్యాంక్ ద్వారా 5350 కోట్ల నిధులు వస్తే, కేవలం 240 కోట్లు మాత్రమే గత ప్రభుత్వం ఉపయో గించుకున్నట్లు మంత్రి తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంలో 15 వ ఫైనాన్స్ కమిషన్ ద్వారా వచ్చిన 550 కోట్లకు యూసిలు ఇస్తే, మరో 1100 కోట్లు వచ్చేవని, ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఆ నిధులు కూడా రాలేదన్నారు. ప్రస్తుతం సీఆర్డీయేలో ఒక్క పైసా కూడా లేదని అన్నారు.

రాజధాని రైతులకు కౌలు డబ్బులు త్వరలోనే విడుదల చేస్తామని సీఎం. తనతో చెప్పారని మంత్రి నారాయణ తెలిపారు. మరోవైపు టిడ్కో లబ్ధిదారులను బ్యాంకులు ఇబ్బంది పెట్టకుండా రీపేమెంట్ గడువు పెంచేలా బ్యాంకులతో మాట్లాడతామని మంత్రి నారాయణ చెప్పారు.

## మధ్యాహ్న భోజన పథకానికి
## డొక్కా సీతమ్మ పేరు పెట్టడం సంతోషం

- బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్, టీడీపి బ్రాహ్మణ సాధికారక సమితి రాష్ట్ర సభ్యురాలు తడకపల్లి సుధ

**మంగళగిరి,మహానాడు:**



పిల్లలకు పెట్టే మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ పేరు పెట్టడం పట్ల మాజీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్, టిడిపి బ్రాహ్మణ సాధికారక సమితి రాష్ట్ర సభ్యురాలు తడకపల్లి సుధ హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా తడకపల్లి సుధ మాట్లాడుతూ... ఆంధ్రదేశంలో కొంతకాలం క్రితం వరకు డొక్కా సీతమ్మ పేరు తెలియని వారు ఉండేవారు కాదని, ఆమె అన్నదానం ఖ్యాతి ఖండ ఖండాంతరాల్లో నూ వ్యాపించిందని కొని యాడారు.

బ్రాహ్మణ సమాజంలో పుట్టిన ఆమె 180 ఏళ్ల క్రితమే ఆకలి అంటూ వచ్చిన వారందరి కడుపు నింపిన గొప్ప మనసు డొక్కా సీతమ్మ సొంతమని అన్నారు. ఆస్తులు కరిగి పోయినా, కష్టాలు కుంగదీసినా, చరమాంకం వరకు నిత్యాన్న దానం కొనసాగించి ఆంధ్ర అన్నపూర్ణమ్మగా కీర్తిగా గావింప బడ్డారని అన్నంపెట్టే అమ్మగా చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. అలాంటి మహాత్మురాలి గొప్పతనాన్ని గుర్తించి ఆమె పేరు మధ్యాహ్న భోజన పథకానికి పెట్టిన కూటమి ప్రభు త్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## సూపర్‌సిక్స్‌పై చంద్రబాబు యూ టర్న్

- పథకాల అమలుపై నోరెత్తని పవన్‌కళ్యాణ్
- సంపద సృష్టించడం అంటే, అప్పులు చేయడమా?
- మాజీ ఎమ్మెల్యే సుధాకర్‌బాబు

**తాడేపల్లి,మహానాడు:**

ఎన్నికల ముందు ఆర్భాటంగా ప్రకటించిన 'సూపర్ సిక్స్'పై చంద్రబాబు యథావిధిగా యూటర్న్ తీసుకున్నారని, అందుకే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చూస్తే, భయం వేస్తోందంటూ డ్రామాలు ఆడుతున్నారని మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు స్పష్టం చేశారు. అసెంబ్లీ సాక్షిగా చంద్రబాబు ఆ మాట అన్నా.. కూటమి పథకాల గురించి, నాడు గొప్పగా చెప్పిన జనసేన అధినేత, ప్రస్తుత డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్.. కనీసం నోరు మెదపలేదని ఆయన ఆక్షేపించారు.

టీడీపీ కూటమి ప్రకటించిన పథకాలు అమలు సాధ్యం కాదని, ఎన్నికల ముందు తాము పేర్కొన్నా.. తనకు సంపద సృష్టించడం తెలుసంటూ.. చంద్రబాబు గొప్పలు చెప్పి, ఇప్పుడు కాడి ఎత్తేశారని దుయ్యబట్టారు. సంపద సృష్టించడం అంటే, అప్పులు చేయడమేనా అని నిలదీశారు.

తల్లికి వందనం పథకాన్ని ఈ ఏడాది అమలు చేయడం లేదని, రైతులు ఖరీఫ్ సాగు ప్రారంభించినా, వారికి ఇప్పటి వరకు పెట్టుబడి సాయం చేయలేదని, పిల్లలకు ఫీజులు చెల్లించలేదని, చేపల వేట నిషేధ సమయంలో మత్స్యకారు



లకు ఇచ్చే ఆర్థిక సాయం ఇంకా ఇవ్వలేదని... ఇలా అన్ని వర్గాలను టీడీపీ కూటమి ప్రభుత్వం మోసం చేసిందని చెప్పారు.

మరోవైపు శ్వేతపత్రాల పేరుతో పచ్చి అబద్ధాలు చెప్పడం, అన్నింటికీ గత ప్రభుత్వాన్ని బాధ్యులను చేస్తూ నిందించడం, జగన్ని వ్యక్తిగత హననం చేయడమే సీఎం చంద్రబాబుకు పరిపాటిగా మారిందని అన్నారు. చంద్రగిరిలో తమ పార్టీ నాయకుడు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని భయ భ్రాంతులకు గురి చేసి, ఇబ్బంది పెట్టారని మాజీ ఎమ్మెల్యే చెప్పారు. అసలు ఆయన ఏ నేరం చేశారని, ఎయిర్‌పోర్టులో అదుపులోని తీసుకుని, నానా హంగామా చేసి, ఆ తరవాత నోటీసు ఇచ్చి వదిలారని నిలదీశారు.

అసెంబ్లీలో కేటీఆర్‌ను కలిసిన సింగరేణి వేబ్రిడ్జి కోల్ లారీ లోడింగ్, అన్ లోడింగ్ లెవలింగ్ వర్కర్స్ యూనియన్.
సింగరేణి వే బ్రిడ్జిల వద్ద బొగ్గు లారీ లోడింగ్ అన్లోడింగ్ కార్మికులను కాంట్రాక్ట్ కార్మికులుగా గుర్తించి వారికి ఇస్తున్న వేతనాలు ఇతర సౌకర్యాలు కల్పించే విధంగా చూడాలని కోరిన వర్కర్స్



## పులుల సంఖ్య పెంచే దిశగా సంరక్షణ ప్రణాళికలు సిద్ధం చేయండి

- టైగర్ రిజర్వ్ పరిధిలో పులుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు
- పులుల వేట... స్మగ్లింగ్‌పై కఠినంగా వ్యవహరిస్తాం
- పులులను కాపాడితే... అవే అడవులను రక్షిస్తాయి... పచ్చదనం పెరిగితే పర్యావరణ సమతౌల్యం ఉంటుంది
- 'మన్ కీ బాత్'లో నల్లమలలో టైగర్ ట్రాకర్స్‌గా చెంచుల గురించి ప్రధానమంత్రి మోదీ ప్రస్తావించడం సంతోషకరం
- వసుధైక కుటుంబంలో వన్య ప్రాణులూ భాగమే
- అటవీ శాఖలో ఉద్యోగుల కొరత, సమస్యల పరిష్కారానికి చర్యలు
- అంతర్జాతీయ పులుల దినోత్సవం కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణశాఖ మంత్రి పవన్ కళ్యాణ్

**మంగళగిరి,మహానాడు:**

అడవిలో ఉండే పులులను కాపాడితే అవే అడవులను రక్షిస్తాయి, తద్వారా పచ్చదనం పెరిగితే పర్యావరణ సమతౌల్యం ఉంటుంది అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పర్యావరణ అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. రాష్ట్రంలోని టైగర్ రిజర్వ్ పరిధిలో పులుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. పులుల సంఖ్య పెంచే దిశగా సంరక్షణ ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.

గ్లోబల్ టైగర్ డే సందర్భంగా సోమవారం ఉదయం మంగళగిరిలోని అరణ్య భవన్ లో నిర్వహించిన కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్లోబల్ టైగర్ డే పోస్టర్ విడుదల చేశారు. బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్.వి. ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన) ఏర్పాటు చేసిన టైగర్స్ ఫోటో ఎగ్జిబిషన్ తిలకించారు.

వైల్డ్ లైఫ్ ఫోటోగ్రఫీ హాబీ కలిగిన బేబీ నాయన , ఆయన మిత్రులు దేశంలోని జాతీయ పార్కులు, టైగర్ సఫారీల్లో తీసిన పులుల ఫోటోలను అక్కడ ప్రదర్శించారు. రాష్ట్రంలో పులుల సంఖ్య, అభయారణ్యంలో తీసుకోవలసిన భద్రత చర్యలపై పవన్ కళ్యాణ్ సమీక్షించారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "భారతీయ సంస్కృతిలో ప్రతి ప్రాణి వసుధైక కుటుంబంలోకే వస్తుంది. అడవులు మన సంస్కృతిలో భాగం. అక్కడుండే ప్రాణులు కూడా మనకు ఎంతో అవసరం. వాటి సంరక్షణ బాధ్యతలు మనమే తీసుకోవాలి. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జీ20 సమ యంలో వసుధైక కుటుంబం గురించి చెబుతూ ప్రకృతిలో భాగమైన చెట్లు, జంతుజాలం, క్రిమికీటకాలు.. అన్నీ వసుధైక కుటుంబంలో భాగమే అన్నారు.

వాటిని కూడా మనం కాపాడుకోవాలి. అటవీశాఖా మంత్రిగా రాష్ట్రంలోని అటవీ సంపద, వన్యప్రాణుల రక్షణకు పూర్తిగా నేను కట్టుబడి ఉన్నాను. అధికారులు సైతం ఇదే లక్ష్యంతో పని చేయాలి. వారికి ఈ విషయంలో నా నుంచి పూర్తి సహకారం లభిస్తుంది. ప్రకృతితో కలసి బతకాలి అన్నది విశ్వ మానవ సిద్ధాంతం. అలాంటి ప్రకృతిలో భాగమైన అడవులను




వివిధ రకాలుగా వినాశనం చేస్తూ మనిషి తన రోజువారీ జీవితం గడుపుతున్నాడు.

దీనికి ఎక్కడో దగ్గర ఫుల్ స్టాప్ పడాలి. అడవుల విధ్వంసం అనేది ఆగాలి. అరణ్యాల్లో బతికే వన్యప్రాణులు, వాటి రక్షణకు ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలి. అక్రమంగా పులుల్ని వేటాడే వారిపైనా, స్మగ్లింగ్‌కి పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసు కోవాలి.

### నా ఇంటి ఆవరణనే చిన్నపాటి అడవిగా మార్చాను

ఇక్కడ ఒక విషయం చెప్పాలి... నా చిన్నతనంలో ఒంగోలులో ఉన్నప్పుడు మా వీధిలోకి ఒక పంగోలిన్‌ను అందరూ కలిసి కొట్టేశారు. అది ప్రమాదకరమా అని అడిగితే మాకూ తెలియదు.. ఏమైనా చేస్తుందేమోనని భయంతో కొట్టేశామన్నారు. వన్యప్రాణులపై ముందుగా భయంతోనే హాని తలపెడతారు. వన్య ప్రాణి పరిరక్షణ చట్టం, అటవీ పరిరక్షణ




చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలి.

వసుధైక కుటుంబం అంటే మనుషులతోపాటు పశుపక్షా దులు, చెట్లు, జంతువులు కూడా ఉండాలి. నేను రాజకీయ నాయకుడి కంటే ముందు ప్రకృతి సంరక్షకుడిని. నా ఫాం హౌస్‌లో నేను ఎటువంటి క్రిమి సంహారక మందులు వాడ కుండా సహజంగా పెరిగే మొక్కలు, చెట్లు, కీటకాలు పెరిగేలా చర్యలు తీసుకున్నాను. దీనివల్ల అనేక పక్షులు అక్కడికి వచ్చి చేరాయి.

దీని కోసం మనం పెద్దగా ఏమీ చేయక్కర్లేదు. ఉన్నంతలో సంరక్షణ చర్యలు చేపడితే చాలు. హైదరాబాద్ లో నేను ఉండే 1400 చదరపు గజాల ఇంటి ఆవరణలోనూ సహజంగా పెరిగే ఏర్పాటు చేస్తే చిన్నపాటి అడవిలా తయారైంది. ఇప్పుడు అక్కడ అరుదైన పక్షులు కూడా అప్పుడప్పుడూ కనిపిస్తున్నాయి.

### నల్లమల శివ, చిగుళ్ళ మల్లికార్జున్‌ల మాటలు కదిలించాయి

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మన్ కీ బాత్ లో పులుల సంరక్షణ గురించి చెబుతూ నల్లమల అడవుల్లో చెంచులు టైగర్ ట్రాకర్స్‌గా ఉన్నారనీ, అక్కడ వన్యప్రాణుల సమాచారం అందిం చడంతోపాటూ అక్రమాలు జరగకుండా నిఘా ఉంచుతారని ఆనందం కలిగించింది. పులులు వారి సంస్కృతిలో అంతర్భాగం అని చెప్పిన మాటలు స్ఫూర్తి కలిగించాయి.

కొన్ని సంవత్సరాల కిందట– నల్లమల ప్రాంతానికి చెందిన చెంచు జాతికి చెందిన 16 ఏళ్ల శివ అన్న కుర్రాడు హైదరాబాద్ లో మా ఆఫీస్ దగ్గరకి వచ్చాడు. అతనితో మాట్లాడినప్పుడు పర్యావరణ పరిరక్షణ మీద చెంచులకి ఉన్న నిబద్ధత తెలిసింది. అతను నా దగ్గరకు వచ్చిన పని నల్లమలలో యురేనియం మైనింగ్ కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయి. అదే జరిగితే మా అడవులు పోతాయి. పులులు చచ్చిపోతాయి. ఎవరికి చెప్పుకోవాలో తెలియడం లేదు. నల్లమల విధ్వంసానికి గురవుతుంది. నా మాట ఎవరు వింటారో తెలియక మీ దగ్గరకు వచ్చాను. ఏమైనా చేయమని అడిగాడు.

ఆ క్రమంలో కాంగ్రెస్ నాయకులు వి. హనుమంతరావు కి చెప్పి నల్లమలలో యురేనియం అన్వేషణపై అఖిలపక్షం రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశాము. ఆ సమావేశంలో చిగుళ్ల మల్లికార్జున్ అనే చెంచుల ప్రతినిధి మాట్లాడిన మాటలు నన్ను కదిలించాయి.

'నల్లమలలో ఉన్న చెట్లు, జంతువులు, వాగులు అన్నింటినీ మేము దేవతలుగా కొలుస్తాం. పెద్ద పులి అంటే పెద్దమ్మ దేవర, ఎలుగుబంటిని లింగమయ్యగా చూస్తాం. అడవి పందిని గూబల మస్సి, గారెల మస్సి, బంగారు మైసమ్మ అని పిలుచుకుంటాం. రేసు కుక్క మల్లికార్జునుడి భార్య మా బవరమ్మగా కొలుస్తాము. తేనెలో ఉండే తెల్లగడ్డను మల్లమ్మ అంటాం' అని అక్కడ తమ ఆచార వ్యవహారాలను, జీవితాన్ని వివరించారు.

### పని చేసిన అధికారులకు గుర్తింపు

బిభూతి భూషణ్ బంధోపాధ్యాయ రాసిన వనవాసి పుస్తకం చదివినప్పుడు ప్రకృతి ప్రాముఖ్యత అర్థం అయ్యింది. ఇప్పుడు నేను దేవుని దయతో ఉపముఖ్యమంత్రి, అటవీశాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్నాను. అంతర్జాతీయ పులుల దినోత్సవాన అధికారులకు మాటిస్తున్నాను. ఇక్కడ ఎంతో నిబద్ధత కలిగిన అధికారులు ఉన్నారు. అద్భుతంగా పని చేసిన కొంత మంది అధికారులకు గుర్తింపు రాలేదన్న విషయం నాకు తెలిసింది.

గుర్తింపు ఇచ్చే బాధ్యత నేను తీసుకుంటాను. మీరు చేసిన పని పది మందికి తెలిస్తే అది భవిష్యత్ తరాలకు స్ఫూర్తిని స్తుంది. అధికారులు అటవీ పరిరక్షణ కోసం కలలు కనండి. ప్రణాళికలు సిద్ధం చేయండి. వాటిని అమలుపరిచే బాధ్యత నేను తీసుకుంటా. ప్రజలకు చేరువయ్యేలా పని చేద్దాం. అవ సరం అయితే అధికారులు చెప్పిన విధంగా పబ్లిక్, ప్రైవేటు భాగస్వామ్యం విధానంలో జూ పార్కులు అభివృద్ధి చేద్దాం.

అటవీశాఖ మంత్రిగా, పర్యావరణ ప్రేమికుడిగా పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉంటాను. అటవీ శాఖలో ఉద్యోగుల కొరత, సమస్యల పరిష్కారానికి ముందుకు వెళ్తాము. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుతో మాట్లాడి అటవీ శాఖకు బడ్జెట్ పెంచే విధంగా, ఉద్యోగుల కొరత భర్తీ చేసే విధంగా చర్యలు తీసుకుంటాం.

### శ్రీశైలం నుంచి శేషాచలం వరకూ అటవీ కారిడార్

పెద్ద పులుల సంఖ్యను పెంచేందుకు ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకుంటాము. నల్లమల, శ్రీశైలం నుంచి శేషాచలం వరకు ప్రత్యేక కారిడార్ ఏర్పాటు చేసి అడవులను పెంచేందుకు కృషి చేస్తాము. టైగర్ రిజర్వ్ పరిధిలో ఉన్న పులుల సంరక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకుందాం.

వేటగాళ్లను ఉపేక్షించవద్దు. అటవీ ప్రాంతాల్లో స్థానికులకు జంతుజాలం ఆవశ్యకతపై అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించాలి. అదే విధంగా శ్రీశైలం క్షేత్ర పరిసరాల్లోని అడవుల్లో ప్లాస్టిక్ వినియోగం పెరుగుతోందని అధికారులు నా దృష్టికి తీసుకువచ్చారు. పర్యావరణహితమైన ఆధ్యాత్మిక యాత్రలు చేసేలా భక్తులకు అవగాహన కల్పించాలి" అన్నారు.

ప్రకృతి పరిరక్షణకు ఉద్యోగులు చేస్తున్న కృషిని అభినందిస్తూ రస్కిన్ బాండ్ రాసిన కవితను చదివి వినిపిం చారు. పీసీసీఎఫ్ (హెచ్.ఓ.ఎఫ్.ఎఫ్.) చిరంజీవి చౌదరికి 'సీక్రెట్ నెట్వర్క్ ఆఫ్ నేచర్' అనే పుస్తకాన్ని పవన్ కళ్యాణ్ బహూకరించారు. బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో అటవీశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనంతరాము, అటవీశాఖ ఉన్నతాధికారులు ఎ.కె.నాయక్, ఖజూరియా, సుమన్, రేవతి, రాహుల్ పాండే, శాంతిప్రియ పాండే, శరవణన్ తదితరులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 30, జులై 2024





## ఆర్మీ జవాన్ నాగరాజు కుటుంబ పరిస్థితిని

# చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్తా..

◆ **కుటుంబ సభ్యులను పరామర్శించిన టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేదవ్యాస్**

పెడన,మహానాడు:

ఇటీవల యుద్ధ ట్యాంక్ ప్రమాదంలో దుర్మరణం పాలైన ఆర్మీ జవాన్ సాదరబోయిన నాగరాజు కుటుంబాన్ని ఆదుకునేందుకు తనవంతు ప్రయత్నం చేస్తానని మాజీ శాసనసభ్యులు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరగడ్డ వేదవ్యాస్ అన్నారు. వాస్తవాదీన రేఖ సమీపంలో టి72 యుద్ధ ట్యాంక్‌లో వెళుతున్నప్పుడు మంచు కరిగి నదికి వరదలు వచ్చినపుడు జరిగిన ప్రమాదంలో నాగరాజు మృతి చెందిన సంగతి తెలిసిందే.

సోమవారం ఆయన పెడన మండలం చేవేంద్ర గ్రామంలోని ఆర్మీ జవాన్ కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులను తల్లిదండ్రులు ధనలక్ష్మి వెంకన్న సోదరుడు శివయ్య భార్య మంగాదేవిలను పేరుపేరునా పలకరించి ఓదార్చారు. ఈ సంఘటన జరిగి నెల రోజులు కావస్తున్నా ఇప్పటికీ వారి కళ్ళనుంచి కన్నీరు రావడం చూసిన వేదవ్యాస్ చలించిపోయారు.

జవాన్ భార్య మంగాదేవి ఉరివి సచివాలయంలో పని చేస్తుంది. సోదరుడు శివయ్య ఆర్మీలో జవాన్‌గా ఉన్నారు. ఇలా ఉండగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందవలసిన బెన్ఫిట్స్ విషయంలో తాను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మాట్లాడి పరిష్కారం చేస్తానని జవాన్ కుటుంబ సభ్యులకు వ్యాస్ హామీ ఇచ్చారు.

ప్రభుత్వం నుంచి రావలసిన ఆర్థిక సహాయం విషయంలో ఇప్పటికీ స్పష్టత లేదని కుటుంబ సభ్యులు వేదవ్యాస్ దృష్టికి తీసుకువచ్చిన మీదట ఆయన ఈ హామీ ఇచ్చారు. అలాగే నిబంధనల ప్రకారం భూమి ఇప్పించేందుకు కూడా తన వంతు కృషి చేస్తానన్నారు. అధైర్య పడకుండా బిడ్డ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ధైర్యంగా ముందుకు వెళ్లాలని మంగాదేవిని ఓదార్చారు. దేశ సేవలో మరణించిన నాగరాజు చిత్రపటానికి వేదవ్యాస్ నివాళులు అర్పించారు.

# ఘనంగా ఏపీయూడబ్ల్యూజే విశాఖ జిల్లా మహాసభలు

◆ **సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజుకు సత్కారం**

విశాఖపట్నం, మహానాడు :

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఏపీయూడబ్ల్యూజే) విశాఖపట్నం జిల్లా మహాసభలు గోపాలపట్నంలోని కుమారి కల్యాణ మండపంలో సోమవారం వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావును యూనియన్ నాయకులు, సభ్యులు సత్కరించారు. 2001-02 సంవత్సరాల్లో నిమ్మరాజు విశాఖలో ఆంధ్రభూమి బ్యూరో చీఫ్ గా పనిచేశారు. అదేకాలంలో యూనియన్ ఉమ్మడి రాష్ట్ర కార్యదర్శిగా, అక్రెడిటేషన్ కమిటీ సభ్యునిగా బాధ్యతలు నిర్వర్తించారు. యూనియన్ సీనియర్ నేత ఎం.ఆర్.ఎన్ వర్మ కన్వీనర్ గా విశాఖ అర్బన్ కమిటీని ఏర్పాటు చేసి, అప్పట్లో పలు కార్యక్రమాలు నిర్వహించారు.

సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న జర్నలిస్ట్స్, నాన్ జర్నలిస్ట్స్ ఇళ్లస్థలాల సమస్యలను నాటి జాయింట్ కలెక్టర్ ఎం.టి.కృష్ణబాబు దృష్టికి తీసుకెళ్లి, కొంతమేర పరిష్కారానికి కృషి చేశారు. జర్నలిస్టులపై దాడులు జరిగినపుడు అప్పటి నగర పోలీస్ కమిషనర్ ఎ.కె ఖాన్ దృష్టికి తీసుకెళ్లి దోషులకు శిక్షపడేలా చేశారు. ఆంధ్రజ్యోతి పత్రిక మూతబడిన సందర్భంలో జర్నలిస్టులు, ఉద్యోగులకు మద్దతుగా ర్యాలీలు, ధర్నాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా నాడు ఆంధ్రభూమిలో నిమ్మరాజుతో కలిసి పనిచేసిన, నాడు కొత్తగా నియమితులై నేడు వివిధ పత్రికల్లో




పనిచేస్తున్న జర్నలిస్టులు పలువురు నాటి మధుర జ్ఞాపకాలను ఓసారి మననం చేసుకుంటూ చలపతిరావును అభినందించారు. రాష్ట్ర సమాచార శాఖ ప్రస్తుత అదనపు డైరెక్టర్ శ్రీమతి ఎల్.స్వర్ణలత నాడు డిప్యూటీ డైరెక్టర్‌గా జర్నలిస్టు మిత్రులకు ఎంతో తోడ్పాటు అందించారని ఈ సందర్భంగా పలువురు కృతజ్ఞతలు ప్రకటించారు.

ఈ మహాసభల్లో ఐజేయు కార్యదర్శి డి.సోమసుందర్, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐ.వి సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్, ఐజేయు కార్యవర్గ సభ్యుడు, సామ్నా రాష్ట్ర అధ్యక్షుడు నల్లి ధర్మారావు, ఎలక్ట్రానిక్ మీడియా విభాగం అధ్యక్షుడు ఏచూరి శివ, సీనియర్ నేత ఎం.ఆర్.ఎన్ వర్మ, జిల్లా మాజీ అధ్యక్షుడు కే రాము, విశాఖ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.రామచంద్రరావు, కె.చంద్రమోహన్, కోశాధికారి కిల్లి ప్రకాశరావు, స్థానిక నాయకులు వాల్మీకి నాగరాజు, డి.హరనాథ్, జి.అచ్యుతరావు, కె.చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# అటవీశాఖ అధికారులపై రాళ్ల దాడి



వెల్దుర్తి, మహానాడు:

అక్రమ రవాణా చేస్తున్నాడని నిందితుడిని అదుపులోకి తీసు కున్న అటవీశాఖ అధికారులపై రాళ్లతో దాడి చేసిన



సంఘటన పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలంలో జరిగింది. వివరాల్లోకి వెళితే...

పంగోలియన్ స్మగ్లింగ్ చేస్తున్న ముఠాలో సభ్యుడ్ని అదుపులోకి తీసుకొని వస్తుండగా మార్గమధ్యలో గొట్టిపాళ్ళ గ్రామ శివారులో నిందితుల బంధువులు నిందితుడిని విడిపించేందుకు అటవీశాఖ అధికారుల వాహనంపై రాళ్లతో దాడికి తెగబడ్డారు.

ఈ ఘటనలో వైల్డ్ లైఫ్ రేంజ్ ఆఫీసర్ సత్యనారాయణ రెడ్డి, బీట్ ఆఫీసర్ మహేష్ బాబుకు గాయాలయ్యాయి. గాయపడిన వారిని మాచర్ల ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స చేస్తున్నారు. ఈ ఘటనపై వెల్దుర్తి పోలీసులకు అటవీ శాఖ అధికారులు ఫిర్యాదు చేశారు.

# కేసీఆర్ దీక్షతోనే తెలంగాణ ప్రకటన

- పదవుల కోసం పెదవులు మూసుకున్నది రేవంత్ రెడ్డి
- తెలంగాణ ప్రకటన వెనక్కి పోతే మేము రాజీనామా చేశాం
- సీఎంపై సభా హక్కుల ఉల్లంఘన తీర్మానం ఇస్తాం
- ఎల్ఆర్ఎస్ గురించి రేవంత్ అపుడు ఏం మాట్లాడారు?
- కోమటిరెడ్డి ,భట్టి ,ఉత్తమ్ ఇప్పుడేం చేస్తున్నారు?
- జైపాల్ రెడ్డి తెలంగాణకు ఏ పార్టీ నైనా ఒప్పించారా ?
- మాజీ మంత్రి టి.హరీష్ రావు చిట్ చాట్

హైదరాబాద్,మహానాడు:

పాలక పక్షం ఆత్మరక్షణలో పడ్డప్పుడల్లా సీఎం రేవంత్ రెడ్డి తప్పుడు ,సత్య దూరమైన అంశాలను లేవనెత్తుతూ సభ ను పక్క దారి పట్టిస్తున్నారు.

ప్రతి సమవేశంలోనూ ఇదే జరుగుతోంది. సభా నాయకుడు ఆదర్శంగా ఉండాల్సింది పోయి సభలో అబద్దాలు మాట్లాడుతున్నారు.

గత సమావేశాల్లో మేడి గడ్డ దగ్గర కాళేశ్వరం ప్రాజెక్టు సాధ్యం కాదని రిటైర్డ్ ఇంజినీర్లు నివేదిక ఇచ్చినా కేసీఆర్ పట్టించుకోలేదని అబద్ధమాడారు. రిటైర్డ్ ఇంజినీర్ల వాదన వేరే లాగా ఉంటే, సీఎం మరోలా చెప్పి సభ ను తప్పు దోవ పట్టించారు. నిన్నటి సమావేశం లో విద్యుత్ మీటర్ల పై కూడా తప్పుడు పత్రం తో సీఎం సభను తప్పు దోవ పట్టించారు. తనకు కావాల్సిన వాక్యం చదివి మిగతా పదాలు వదిలేశారు. ఈ అంశం పై మేము ఇప్పటికే వాయిదా తీర్మానం ఇచ్చాము. సీఎం పై సభా హక్కుల ఉల్లంఘన తీర్మానం కూడా ఇస్తాం.

నేను వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టేందుకు కేసీఆర్ ఒప్పుకోలేదు అంటే ఆ సందర్భంలో ఉదయ్ స్కీం ఒప్పందం చదివి, వ్యవసాయ మీటర్లకు ఒప్పుకున్నట్టు భ్రమింప జేశారు. పోతిరెడ్డి పాడుపై వై ఎస్ హాయంలో మేము పదవుల కోసం పెదవులు మూసుకున్నాం అని రేవంత్ మాపై ఆరోపణలు చేశారు. పోతిరెడ్డి పాడు పై జీ ఓ రాకముందే మేము వై ఎస్ కేబినెట్ నుంచి వైదొలిగాము. మేము రాజీనామా చేయడానికి పోతిరెడ్డి పాడు సహా అనేక అంశాలు కారణం.

పదవుల కోసం పెదవులు మూసుకున్నది రేవంత్ రెడ్డి. తానేదో తెలంగాణ ఛాంపియన్ అయినట్టు రేవంత్ మాట్లాడుతుంటే అందరూ నవ్వుకుంటున్నారు. తెలంగాణ ప్రకటన వెనక్కి పోతే మేము రాజీనామా చేశాం. రేవంత్ రెడ్డి కనీసం డూప్లికేట్ రాజీనామా కూడా చేయలేదు.

రేవంత్ లాంటి వాళ్ళు రాజీనామా చేయలేదనే ఆనాడు బలిదానాలు జరిగాయి.

ఆనాటి అమరుల లేఖలు చూస్తే బలిదానాలకు కారణం ఎవరో తెలుస్తుంది.

కేసీఆర్ లాగా రాజీనామాలు చేసిన చరిత్ర తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడైనా ఉందా ?

కేసీఆర్ దీక్ష తోనే తెలంగాణ ప్రకటన వచ్చింది.

14 యేండ్ల తెలంగాణ ఉద్యమం లో రేవంత్ తెలంగాణ కోసం పని చేయలేదు. కేసీఆర్ తెలంగాణ సాధించకపోతే ఈ



రేవంత్ చంద్రబాబు తోనే ఉండే వారు. రేవంత్ తెలంగాణ ఉద్యమకారులపై దాడికి రైఫిల్‌తో బయలు దేరారు. అలాంటి రేవంత్ తెలంగాణ ఛాంపియన్‌ను తానే అని చెప్పుకోవడం దయ్యాలు వేదాలు వల్లించడం లాంటిదే. రేవంత్ పీసీసీ అధ్యక్షుడు అయినా, ఇప్పుడు సీఎం అయినా అది తెలంగాణ వచ్చిన ఫలితమే ..కేసీఆర్ పుణ్యమే.

ఎల్ఆర్ఎస్ గురించి రేవంత్ అపుడు ఏం మాట్లాడారు? ఇప్పుడేం చేస్తున్నారు?

కోమటిరెడ్డి ,భట్టి ,ఉత్తమ్ ఎల్ ఆర్ ఎస్ ను ఫీజులు లేకుండా చేయాలనీ ఆనాడు డిమాండ్ చేశారు. ఇప్పుడేం చేస్తున్నారు? అన్నీ ద్వంద్వ ప్రమాణాలే.

బీఆర్ఎస్ పని అయిపోయింది అని సీఎం రేవంత్ మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ కు గతంలో దేశం లో రాష్ట్రంలో ప్రతిపక్ష హోదా రాలేదు అయినా ఆ పార్టీ పని అయిపోయిందా? రెండు సార్లు కాంగ్రెస్‌ను మేమే ఓడించాం. కాంగ్రెస్ పని అయిపోయిందా? కాంగ్రెస్ ఎంపీ ఎన్నికల్లో గతం లో 18 రాష్ట్రాల్లో ఖాతా తెరవలేదు .కాంగ్రెస్ పని అయిపోయిందా? ఇండియా కూటమి 28 పార్టీలతో ఏర్పడ్డది . కాంగ్రెస్ అందులో గెలిచిన సీట్లు 99.

జైపాల్ రెడ్డి పెద్ద తెలంగాణ వాది. తాను చిన్న తెలంగాణ వాది అని రేవంత్ మాట్లాడుతున్నారు. జైపాల్ రెడ్డి తెలంగాణకు ఏ పార్టీ నైనా ఒప్పించారా? కేసీఆర్ 36 పార్టీలను ఒప్పించారు. తెలంగాణ వస్తుంది అనే వాతావరణం ఏర్పడ్డాకే రేవంత్ తెలంగాణకు అనుకూలంగా మాటాడారు.

రేవంత్ ఇప్పటికే మూడు సార్లు అబద్దపు అంశాలతో సభను తప్పు దోవ పట్టించారు. మీడియా కూడా రేవంత్ అబద్దాలను ఎండ గట్టాలి. రుణ మాఫీ పై రేవంత్ ది గోబెల్స్ ప్రచారం. 31 వేల కోట్ల రూపాయలు రుణమాఫీకి అవుతుందని, 25 వేల కోట్లే బడ్జెట్‌లో పెట్టారు.

# చిత్తుచిత్తుగా ఓడించినా సిగ్గు రాలేదు!

- **విజయసాయిరెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలి: ఎమ్మెల్యే జీవి**

అమరావతి, మహానాడు :

మాజీ ఎంపీ విజయసాయిరెడ్డిని ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించిన సిగ్గు రాలేదని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విజయ సాయి రెడ్డి నోరు తెరిస్తే అన్ని అసత్యాలు, అబద్ధాలు,గ్లోబల్ ప్రచారాలు చేయటం సిగ్గుచేటు అన్నారు. నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు. ట్విట్టర్లో టిడిపిపై చేస్తున్న విమర్శలు మానుకొని ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు.

కులాల సాంప్రదాయం తెచ్చింది జగన్ రెడ్డి అని అన్నారు. తిరుపతి చైర్మన్‌గా వైవి సుబ్బారెడ్డి, పెత్తనానికి కరుణాకర్ రెడ్డి, ధర్మారెడ్డి, జవహర్ రెడ్డి ఇలా ఒకే సామాజిక వర్గానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీ మిగిలిన సామాజిక వర్గాలకు మీరు వెన్నుపోటు పొడిచి ద్రోహం చేశారు కాబట్టే ఎన్నికల్లో అన్ని వర్గాలు మీకు గుణపాఠం చెప్పారన్నారు.

విజయసాయిరెడ్డిని ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించిన సిగ్గు రాలేదన్నారు. వివిధ కీలక పదవులు,నామినేటెడ్ పదవుల్లో సీఎం చంద్రబాబు నాయుడు అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేస్తుంటే విజయసాయిరెడ్డి జగన్ రెడ్డి ఓర్వలేక



అసత్య ప్రచారాలు చేయటం సిగ్గుచేటు అన్నారు. ట్విట్టర్ వేదికగా ఇలాంటి అసత్యాల ఆరోపణలు చేస్తే ప్రజలు తగిన బుద్ధి చెప్పడం ఖాయమని స్పష్టం చేశారు.

**మహనీయుల పేర్లు**

ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలకు మంత్రి నారా లోకేష్ మహనీయుల పేర్లు నామకరణం చేయడం ఎంతో సంతోషకరమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థుల సంక్షేమానికి అంద జేస్తున్న పథకానికి "సర్వేపల్లి రాధాకృష్ణ" విద్యామిత్రగా, మధ్యాహ్న భోజన పథకానికి "డొక్కా సీతమ్మ" విద్యార్థులకు ప్రతిభా పురస్కారం పథకానికి ఏపీజే అబ్దుల్ కలాం ఇలా ప్రభుత్వ పథకాలకు మహనీయుల పేర్లు పెట్టడం గొప్పతనం అన్నారు.

జగన్ రెడ్డి గతంలో అన్ని సంక్షేమ పథకాలకు జగనన్న పేరు పెట్టుకుని లక్షల కోట్లు దోచుకున్నారని విమర్శించారు. 1వ తేదీ పింఛన్ లబ్ధిదారులు ఇంటి వద్దనే ఉండి పెన్షన్ తీసుకోవాలని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు కోరారు. సచివాలయ ఉద్యోగులు ఇంటి వద్దకే వచ్చి పింఛన్ ఇస్తారని లబ్ధిదారుల అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర రాష్ట్రాన్ని పునర్ నిర్మించాలంటే

# కేంద్రం నుండి ఎక్కువ సాయం కావాలి

◆ **రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయింది**

◆ **ప్రస్తుతం బడ్జెట్‌లో కేటాయించిన నిధుల కంటే ఎక్కువ కేటాయింపులు అవసరం**

◆ **ప్రస్తుతం ఇచ్చిన నిధులు ప్రత్యేక కేటాయింపులేమి కావు.. విభజన చట్టం ప్రకారం కేంద్రం చేయాల్సిన సాయమే**

◆ **పార్లమెంట్లో టిడిపి పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు**



న్యూఢిల్లీ, మహానాడు:

విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అభివృద్ధి ఎంతో దెబ్బతిన్ననది.. మా రాష్ట్రాన్ని పునర్నిర్మించాలంటే ఎక్కువ సహకారం అవసరం ఉందని, వచ్చే ఐదు ఏళ్లలో ఎక్కువ నిధులు కేటాయించి రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపించేందుకు ప్రోత్సాహాన్ని ఇవ్వాలని టిడిపి పార్లమెంటరీ పార్టీ నేత, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కేంద్రాన్ని విజ్ఞప్తి చేశారు. 2014లో రాష్ట్రాన్ని అన్యాయంగా విభజించారని, అప్పటినుంచి రాష్ట్రం కోలుకోలేని పరిస్థితిలో ఉందని, రాష్ట్రం ప్రస్తుతం అప్పుల్లో కూరుకు పోయి ఉందని అన్నారు. విభజన చట్టాన్ని తయారు చేసిన కాంగ్రెస్ ఏపీకి చట్టంలో ఇచ్చిన హామీల గురించి మర్చిపోయి మాట్లాడటం విడ్డూరంగా ఉందని, ఏపీని అశాస్త్రీయంగా విభజించారని, ఏపీ విభజన చట్టంలోని హామీల ప్రకారమే నిర్మలా సీతారామన్ అమరావతి, పోలవరానికి కేటాయింపులు జరిపారని అన్నారు. విభజన చట్టంలోని సెక్షన్ 94లోనే అమరావతి నిర్మాణానికి కేంద్రం ప్రత్యేక గ్రాంట్ ఇవ్వాలని ఉంది. విభజన చట్టంలోని సెక్షన్ 19లో పోలవరం నిర్మాణం బాధ్యత కేంద్రానిదేనని స్పష్టం చేశారు.

పారిశ్రామికాభివృద్ధికి సెక్షన్ 94(1), వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి సెక్షన్ 94(2) ప్రకారం నిధులు కేటాయించాలని విభజన చట్టంలోనే పేర్కొన్న విషయాన్న ప్రతిపక్షాలు విస్మరించడం తగదని, సమాఖ్య స్ఫూర్తితోనే ఏపీకి కేంద్ర బడ్జెట్ లో నిధులను కేటాయించారని అన్నారు. రాష్ట్రం విడిపోయినప్పుడు దాదాపుగా పరిశ్రమలన్నీ తెలంగాణ రాష్ట్రంలోని ఉండిపోయాయి, ఆంధ్ర రాష్ట్రం పారిశ్రామికంగా వెనకబడిపోయింది, ఈ నేపథ్యంలో ఎక్కువ నిధులు కేటాయించాల్సి ఉందని అన్నారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర వెనక బండి ప్రాంతాలు అభివృద్ధి కూడా విభజన హామీలు ఉన్నదేనని అన్నారు. అన్యాయంగా ఆంధ్ర రాష్ట్రాన్ని విభజన చేసినప్పుడు.. మొదటి అసెంబ్లీ సమావేశాలు నాటికి రూ. 24000కోట్ల ఆర్థిక లోటు ఉంటే అది కాస్తా 2024 నాటికి రూ.9.74 లక్షల కోట్లు అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రానికి కేటాయించిన నిధులు కూడా సమర్ధ వంతంగా వాడాల్సిన పరిస్థితి ఉందని, సంక్షేమానికి అభి వృద్ధికి సమానంగా నిధులు వాడకం జరగలేదని అన్నారు.

గత టిడిపి హయాంలో జలవనరులశాఖలో 47వేల కోట్లు ఖర్చు చేస్తే 2019-24మధ్యలో కేవలం 20వేల కోట్లే ఖర్చు చేశారు.రహదారుల నిర్మాణానికి గత టిడిపి హయాంలో రూ. 8800కోట్లు ఖర్చు చేస్తే జగన్ మయాంలో రూ.1350కోట్లు మాత్రమే ఖర్చు చేశారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 30, జులై 2024

## వారికిదే చివరి సెల్ఫీ

- విషాదయాత్రగా మారిన విహారయాత్ర
- తెలుగుగంగ రిజర్వాయర్లో ముగ్గురు యువకుల గల్లంతు

**కడప, మహానాడు:**

ఆదివారం సెలవు కావడంతో విహారయాత్రకు వెళ్లిన యువకులకు అది విషాద యాత్రగా మారింది. వివరాల్లోకి వెళితే... ప్రొద్దుటూరుకు చెందిన ముగ్గురు యువకులు కడప జిల్లా చల్లబసాయపల్లె సమీపంలోని తెలుగుగంగ ప్రాజెక్టు రిజర్వాయర్ వద్ద విహారయాత్రకు వెళ్లారు. సంతోషంతో గంతులు వేస్తూ ఈతకు దిగిన ముగ్గురు యువకులు ఆ రిజర్వాయర్లో గల్లంతయ్యారు.

ప్రొద్దుటూరు పవర్ హౌస్ రోడ్డులో నివాసముండే ఎస్.కె ముధాపీర్ (22), మౌలానా ఆజాద్ వీధికి చెందిన పఠాన్ రహ్మతుల్లా (23), సుందరాచార్ల వీధికి చెందిన వేంపల్లె షాహిద్ (23) గల్లంతయ్యారు. మూడు కుటుంబాలను ఈ ఘటన కుదిపేసింది.

ఆదివారం సెలవు కావడంతో ఈ ముగ్గురు యువకులు మధ్యాహ్నం ఇంటి నుంచి బయటికి వెళ్లారు. రాత్రి అయినా ఇంటికి చేరలేదు. ఇతర స్నేహితుల నుంచి తల్లితండ్రులు ఆరా తీశారు. విషయం తెలుసుకొని చల్లబసాయపల్లె సమీపంలోని తెలుగుగంగ ప్రాజెక్టు అంతర్భాగంమైన సబ్సిడీ రిజర్వాయర్ 1 వద్దకు చేరుకుని వెతికారు. ఫలితం లేకపోవడంతో దువ్వూరు పోలీసులను కుటుంబ సభ్యులు ఆశ్రయించారు.

సోమవారం ఉదయం చల్లబసాయపల్లె రిజర్వాయర్ వద్దకు వెళ్లిన పోలీసులు.. రిజర్వాయర్ గట్టున సెల్ ఫోన్లు, దుస్తుల ఆధారంగా యువకులు నీళ్ళలో గల్లంతయినట్లు పోలీసులు నిర్ధారణకు వచ్చారు. వెంటనే గాలింపు చర్యలు చేపట్టారు. గజ



ఈత బృందాలను నీటిలో దింపి గాలింపు చేపట్టారు.

మరోవైపు ఎన్డీఆర్ఎఫ్ బృందాలను రప్పించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే రిజర్వాయర్ వద్దకు యువకుల స్నేహితులు, బంధువులు చేరుకున్నారు. నదిలో దిగేముందు చివరి సారిగా తీసుకున్న సెల్ఫీ ఫోటో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## ఆదర్శనీయుల పేర్లతో ప్రభుత్వ పథకాలు అభినందనీయం

- బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి

**అమరావతి, మహానాడు :**

భావితరాలకు ఆదర్శనీయులైన, శాస్త్రవేత్తలు, విద్యావేత్తల పేర్లతో ప్రభుత్వ పథకాలను అమలు చేయడం సర్వదా అభినందనీయమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖలో పథకాలను డా.సర్వేపల్లి రాధాకృష్ణన్, డొక్కా సీతమ్మ, అబ్దుల్ కలాం పేర్లతో అమలు చేయాలని నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని అభినందిస్తున్నానన్నారు.

పాఠశాల విద్యార్థులకు ఇచ్చే విద్యా కానుక ద్వారా యూనిఫాం, పుస్తకాలు, స్కూల్ బ్యాగ్, బూట్లు, సాక్స్ లాంటివి ఇస్తున్నారు. ఈ పథకానికి డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో అమలు చేయడం మంచి సాంప్రదాయం. ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చి, ఆంధ్రా విశ్వవిద్యాలయానికి ఉపకులపతిగా, భారత తొలి ఉపరాష్ట్రపతిగా, 2వ రాష్ట్రపతిగా సమర్థంగా బాధ్యతలు నిర్వర్తించిన సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం రేపటి పౌరులకు మార్గ నిర్దేశనం చేస్తుందన్నారు.

మధ్యాహ్న భోజన పథకానికి- ఒక నాటి అన్నదాత డొక్కా సీతమ్మ పేరును ఈ పథకానికి పెట్టడాన్ని ప్రతి ఒక్కరూ స్వాగతించాలి. ఏ వేళలో అయినా కడుపు నిండా అన్నంపెట్టి ఆకలి తీర్చిన దానశీలి డొక్కా సీతమ్మ. వారి దయాగుణం,



సేవాభావం విద్యార్థులకు తెలియచేయడం ద్వారా భవిష్యత్తు తరాలకు మార్గనిర్దేశమవుతుందన్నారు.

భారతదేశపు మిస్సైల్ మ్యాన్, గత ఎన్డీఏ కాలంలో రాష్ట్రపతిగా చేసిన డా.అబ్దుల్ కలాం గారి పేరుతో విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందించడం ద్వారా యువతలో నూతనోత్తేజాన్ని కలిగిస్తుందన్నారు.

పేద కుటుంబంలో పుట్టిన కలాం జీవన ప్రస్థానం నేటి తరానికి స్ఫూర్తిని కలిగిస్తుంది. మహనీయుల పేర్లతో పథకాలు అమలు చేయడం ద్వారా వారి సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకొంటారని, ఆ మహనీయుల దివ్యాశీస్సులు ఎన్డీయే ప్రభుత్వానికి ఉంటాయని పురంధేశ్వరి అన్నారు.

## మదనపల్లిలో కాల్పుల కలకలం

- యువకుల మధ్య ఘర్షణ
- నివారించబోయిన వ్యక్తిపై కాల్పులు
- లైసెన్సు లేని తుపాకీ స్వాధీనం

**మదనపల్లి, మహానాడు:**

సొంత బామ్మర్ది పై ఓ వ్యక్తి తుపాకీతో కాల్పులు జరిపిన ఘటన అన్నమయ్య జిల్లా మదనపల్లిలో జరిగింది. వివరాల్లోకి వెళితే.. మదనపల్లె రూరల్ మండలం వలసపల్లి పంచాయతీ నవోదయ కాలనీలో అర్ధ రాత్రి మద్యం సేవించి ఓ బ్యాచ్ వీరంగం సృష్టించింది.

కొందరు యువకులు గొడవ పడుతుంటే స్థానికుడు రెడ్డి ప్రవీణ్ వెళ్లి సముదాయించే యత్నం చేశారు. గొడవ వద్దనే అడ్డుకునే క్రమంలో రెడ్డి ప్రవీణ్ తన మామ దివాకర్ ను ప్రక్కకు నెట్టాడు. ఆగ్రహించిన దివాకర్ ఇంట్లోకి వెళ్లి లైసెన్స్ లేని తుపాకీ తీసుకొచ్చి రవ్వలను లోడు చేసి బామ్మర్ది రెడ్డి ప్రవీణ్ ను కాల్చాడు. శరీరంలోకి రవ్వలు చొచ్చు కెళ్లాయి.

తుపాకీ శబ్దంతో ఉలిక్కిపడిన కాలనీ వాసులు వెంటనే పోలీసులకు సమాచారమిచ్చారు. తాలూకా సీఐ శేఖర్, ఎస్ఐలు రవికుమార్, వెంకటేశ్ ఘటనా స్థలాన్ని పరిశీలిం



చారు. క్షతగాత్రుడిని మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతను కోలుకుంటున్నాడు. ఘర్షణకు కారకులైన దివాకర్, ఆనంద్, సురేశ్, అన్సర్ అనే యువకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇంతకీ ఆ తుపాకీ ఎక్కడిది? అతని చేతికి ఎలా వచ్చింది? అనే ప్రశ్నలు తలెత్తుకున్నాయి.

దీనిపై ప్రజల్లో భిన్నాభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

## ఏపీ పట్ల కేంద్రం నిర్లక్ష్య ధోరణి

- వరద పీడిత ప్రాంతాల్లో చర్యలేవీ?
- ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి

**అమరావతి, మహానాడు :**

ఏపీ పట్ల కేంద్రం నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తుందని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి అన్నారు. నేటికి దాదాపు మూడు వారాలు, అటు ఉమ్మడి గోదావరి జిల్లాలు, ఏజెన్సీ, కోస్తా ప్రాంతాల్లో పంటలు, పల్లెలు నీటమునిగి. రైతుల అర్తనాధాలు చూస్తే కన్నీళ్లు తెప్పిస్తున్నాయి. రైతులు, ప్రజలూ అలకల్లోలంలో కొట్టుకుపోతున్నారు. మూలిగే నక్క మీద తాటికాయ పడ్డట్టు మళ్లీ తాజాగా కోనసీమ వరదనీటిలో చిక్కుకుంది. ఇప్పుడు చేస్తున్న సాయం మీద స్పష్టత ఏది? ఇప్పటికీ నీతి ఆయోగ్ మీటింగ్ ముగియలేదా ముఖ్యమంత్రి గారూ అంటూ దుయ్యబట్టారు.

ఈ సందర్భంగా షర్మిలా రెడ్డి మాట్లాడుతూ... బీహార్ రాష్ట్రానికి వరద సహాయం కింద వేల కోట్ల రూపాయలు బీజేపీ సాయం చేసింది. మరి ఏపీకి ఎందుకు ఇవ్వదు. ఏపీ పట్ల కేంద్రానికి ఎందుకు ఇంత నిర్లక్ష్య ధోరణి? అని ప్రశ్నించారు. ఏపీకి చెందిన 25 ఎంపీలు బీజేపీకి మద్దతు ఇస్తున్నారు. మరి ఢిల్లీలో మీ భాగస్వాముల మీద ఒత్తిడి తెచ్చి వరదసాయం, మరిన్ని నిధులు, విపత్తు దళాలు ఎందుకు తీసుకురాలేకపోతు న్నారు? ఇప్పటికీ ప్రాథమిక అంచనా, మధ్యంతర అంచనా జరిపించారా లేదా? నష్టపరిహారం మీద ఇంకా స్పష్టత లేదని ఎద్దేవా చేశారు.

ఇవన్నీ వదిలేసి, పునరావాస కేంద్రాల గురించి మాత్రమే మాట్లాడుతూ, కనీసం ఎప్పుడు పర్యటిస్తారో కూడా చెప్పకపోవడం ప్రజల్ని తీవ్రంగా కలచివేస్తోందన్నారు. రెండు లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. ప్రతి రైతు ఎకరానికి రూ.15000 రూపాయలు ఖర్చుపెట్టాడు. అంతేకాకుండా ఆస్తి నష్టం కూడా జరిగింది. మొత్తం నష్టం కలిపి సుమారు రూ.800 కోట్లు




అంచనా ఉంటుంది.

ఇంత భారీ ఎత్తున పంట నాశనం అయితే ఆదుకోవాల్సింది సర్కారే కాదా? మెడ లోతు నీళ్లలో పర్యటించి కాంగ్రెస్ నాయకులు రైతన్న కష్టాన్ని మీకు వివరిస్తే, మా నిబద్ధతలో మీకు పావు వంతు ఉన్నా మీ సర్కారు ఈ నిర్లక్ష్యం చూపదన్నారు. వెంటనే వరద పీడిత ప్రాంతాల్లో సీఎం, డిప్యూటీ సీఎం పర్యటించి, రైతులను ఆదుకునే కార్యాచరణ అమల్లోకి తీసుకురావాలని షర్మిలా రెడ్డి కాంగ్రెస్ డిమాండ్ చేశారు.

## 24 శాతం హెచ్ఆర్ఏ మరో ఏడాది పొడిగింపు

**అమరావతి, మహానాడు :**

రాష్ట్ర విభజన వల్ల హైదరాబాదులోని సచివాలయం, శాఖధిపతుల కార్యాలయాలలో పనిచేస్తున్న ఉద్యోగులకు జీతభత్యాల విషయంలో ఆర్థికపరమైన నష్టం కలగకూడదని రాష్ట్ర పునర్విభజన చట్టంలో పేర్కొన్నారు. అందుకు అనుగుణంగా ప్రభుత్వం 24 శాతం హెచ్ఆర్ఏను సచివాలయం, శాఖధిపతుల కార్యాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు వర్తింపజేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. ఈ ఉత్తర్వుల గడువు 2024 జూన్ నాటికి ముగియడంతో వాటిని పొడిగించాలని ఆంధ్రప్రదేశ్ సచివాలయ సంఘం ప్రభుత్వాన్ని కోరింది. విజ్ఞప్తిని పరిశీలించిన ప్రభుత్వం 24 శాతం మరో ఏడాది పొడిగిస్తూ జీఓ నెంబర్ 72 ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది. సచివాలయం, శాకాధిపతుల కార్యాలయాలకు 24 శాతం హెచ్ఆర్ కొనసాగిస్తూ ఉత్తర్వులు ఇచ్చినందుకు ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆంధ్రప్రదేశ్ సచివాలయ సంఘం తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

## చిత్తూరు వీరప్పన్ పెద్దిరెడ్డి!

- ఎర్రచందనం స్మగ్లర్లను మించి దోపిడీ
- ఆస్తులను జప్తు చేయాలి
- సుజనాతో ఎలాంటి విభేదాలు లేవు
- టీడీపీ నేత బుద్ధా వెంకన్న

**విజయవాడ, మహానాడు :**

చిత్తూరు వీరప్పన్ పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి అంటూ టీడీపీ నేత బుద్ధా వెంకన్న ఎద్దేవా చేశారు. పెద్దిరెడ్డి తన కొడుకుతో కలిసి భూకబ్జాలు, అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారు. అబ్బా కొడుకుల ఆగడాలతో ప్రజలు తిరగబడి పుంగనూరులో అడుగు పెట్టకుండా అడ్డుకున్నారు. వారి దాడులు, దారుణాలు చెప్పకుండా టీడీపీపై పడి ఏడుస్తున్నారు. వారి కబ్జాలు, దోపిడీల గురించి ప్రజలు పిటీషన్లు, వినతి పత్రాల ద్వారా ప్రభుత్వానికి ఫిర్యాదులు చేస్తున్నారని అన్నారు.

ఈ సందర్భంగా బుద్ధా వెంకన్న మాట్లాడుతూ.. తండ్రి ఎమ్మెల్యే, కొడుకు ఎంపీ, అనచరులు మరోచోట పోటీ చేసి చిత్తూరు జిల్లాలో వేల కోట్లు దోచుకున్నారు. వారి దోపిడీకి అడ్డం వస్తున్నారనే చంద్రబాబును ఓడించేందుకు వందల కోట్లు కుప్పంలో ఖర్చు పెట్టారు. ప్రజల సొమ్మును దోచుకుని.. ఆ సొమ్ముతో ఓడిస్తాననే గుడ్డి నమ్మకంతో చంద్రబాబుపై శపథం చేశారు. చంద్రబాబును ఓఢించడం కాదు కదా.. ఆయన దరిదాపుల్లోకి కూడా వెళ్లలేకపోయారు

**ఆస్తులను జప్తు చేయాలి**

చిత్తూరు జిల్లా వీరప్పన్ పెద్ది రెడ్డి అక్రమ ఆస్తులను అధికారులు జప్తు చేయాలి. చంద్రబాబుపై రాళ్లు వేయించి ఆయన పర్యటనను అడ్డుకున్న నీచ చరిత్ర వాళ్లది. చిత్తూరు జిల్లా వీరప్పన్ ఆస్తులు మొత్తం అవినీతిమయం.. కాబట్టి కేసులు పెట్టి అరెస్టు చేయాలి. ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులను సుమోటాగా తీసుకుని ఈడీ ఆస్తులను స్వాధీనం చేసుకోవాలన్నారు. చంద్రగిరి చెవిరెడ్డికి, తిరుపతి భూమనకు, నగరి రోజాకు వదిలి.. మిగతా ప్రాంతాలు మొత్తం పెద్దిరెడ్డే దోచుకున్నారు. టీడీఆర్ బాండ్లలో భూమన, దాడులకు చెవిరెడ్డి, అతని కుమారుడు పాల్పడ్డారు.



టీడీపీ ఎమ్మెల్యే నానిపై దాడి చేసి చంపేందుకు యత్నించారు. పెద్ది రెడ్డి ఆస్తులను స్వాధీనం చేసుకుని విచారణ చేయాలి. ఎర్రచందనం స్మగ్లర్లను మించి ఈ వీరప్పన్ దోపిడీ జరిగింది.

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను అభ్యర్థిస్తున్నా... 2019 నుంచి 2024 వరకు దోచుకున్న అటవీ సంపదపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలి. నేను ఒక కామన్ మెన్‌గా ఈ దోపిడీపై ఫిర్యాదు చేస్తున్నా. ప్రభుత్వం కూడా చొరవ తీసుకుని సీబీఐకి లేఖ రాసి వారి ఆస్తులను జప్తు చేయాలి. ఒక్కరోజే ఐదు వందల మంది పెద్దిరెడ్డి అక్రమాలపై ఫిర్యాదులు చేశారంటే వారి దోపిడి ఎలాఉందో అర్థమవుతుంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా సీఐడీ విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డీజీపీకి లేఖ రాస్తానని అన్నారు.

**సుజనాతో ఎలాంటి విభేదాలు లేవు**

మరోసారి ఇంతటి అక్రమాలకు ఎవరూ పాల్పడకుండా కఠినచర్యలు తీసుకోవాలి. పెద్దిరెడ్డికి ఇన్ని ఆస్తులు ఎలా వచ్చాయో దర్యాప్తు బృందాలు నిగ్గు తేల్చాలి. సుజనాతో ఎటువంటి విభేదాలు నాకు లేవు. ఎవరో కావాలనే ప్రచారం చేస్తున్నారు. ఈ జిల్లాకు ఇన్ ఛార్జిగా ఉన్నప్పటి నుంచి ఆయనతో నాకు అనుబంధం ఉంది. నన్ను టీడీపీ నగర అధ్యక్షుడిగా చేసింది కూడా సుజనా చౌదరే. ఆనాడు కేశినేని నాని వ్యతిరేకించినా... సుజనా నన్ను ప్రోత్సహించారు. మొన్న పోటీ చేసే ముందు కూడా నాకు ఫోన్ చేసి నా అభిప్రాయం కూడా అడిగారు. అటువంటి వ్యక్తితో నాకు విభేదాలు ఎందుకు ఉంటాయి. పబ్లిసిటీ లేకుండా పది మందికి మంచి చేసే గుణం ఉన్న వ్యక్తి సుజనా చౌదరి. నా జీవితంలో నేను ఆయనతో ఎప్పుడూ గొడవ పడను అని బుద్ధా వెంకన్న అన్నారు.

## వైఎస్సార్సీపీలో వైఎస్సార్‌ని వెళ్లగొట్టారు!

- మిమ్మల్ని మ్యూజియంలో పెట్టాలి
- ఒక ప్రతిపక్షం మరో ప్రతిపక్షాన్ని ప్రశ్నించకూడదని ఎక్కడైనా ఉందా..?
- అసలు మీరు అధికారంలోకి వచ్చాక ఎన్టీఆర్ విగ్రహాలు కూల్చకుండా ఉంటే ఇప్పుడు ఈ పరిస్థితి వచ్చేది కాదు
- జగన్‌పై మండిపడ్డ ఏపీసీసీ చీఫ్ షర్మిలారెడ్డి

**అమరావతి, మహానాడు :**



వైఎస్సార్‌లాగా అసెంబ్లీలో పోరాడటం మీకు చేత కాదులే. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఉద్దేశించి ఏపీసీసీ చీఫ్ షర్మిలారెడ్డి ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...

**మిమ్మల్ని మ్యూజియంలో పెట్టాలి**

జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీకి వచ్చి చంద్రబాబును నిల దీయండి అంటే మీకు నేను చంద్రబాబుకు కొమ్ము కాసినట్లు ఉందా..? మీ మూర?త్వానికి మిమ్మల్ని మ్యూజియంలో పెట్టాలి. అద్దంలో చూసుకోమని చెప్పింది అందుకే. మీకు చంద్రబాబు పిచ్చి పట్టుకుంది. అద్దంలో మీకు ఇప్పుడు కూడా చంద్రబాబే కనపడబడుతున్నాడు.

**ఒక ప్రతిపక్షం మరో ప్రతిపక్షాన్ని ప్రశ్నించకూడదా..?**

సోషల్ మీడియాలో నన్ను కించపర్చేంత ద్వేషం మీకు ఉంది. మాకు ద్వేషం లేదు. కానీ తప్పును తప్పు అని చెప్పే ధైర్యం ఉంది. ఒక ప్రతిపక్షం మరో ప్రతిపక్షాన్ని ప్రశ్నించకూడదని ఎక్కడైనా ఉందా..? తప్పు చేస్తే ఏ పార్టీనైనా ప్రశ్నించే అధికారం మాకు ఉంది. అది అధికార పార్టీనా, లేక ప్రతిపక్షమా అన్నది ముఖ్యం కాదు. జగన్ మోహన్ రెడ్డి అసెంబ్లీకి వెళ్లకపోవడం తప్పు! కాబట్టే తప్పు అన్నాం! చట్ట సభను గౌరవించకపోవడం తప్పు. కాబట్టే రాజీనామా చేయమన్నాం!

**ఎన్టీఆర్ విగ్రహాలు కూల్చారు కాబట్టే ఈ దుస్థితి**

వైఎస్సార్ విగ్రహాలు కూల్చేస్తే నేనే స్వయంగా అక్కడికి వచ్చి ధర్నా చేస్తానని అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలను హెచ్చరించింది నేనే. అసలు మీరు అధికారంలోకి వచ్చాక ఎన్టీఆర్ విగ్రహాలు కూల్చకుండా ఉంటే ఇప్పుడు ఈ పరిస్థితి వచ్చేది కాదు. మీరు అధికారంలో ఉన్నప్పుడు ఎన్టీఆర్ యూనివర్సిటీ పేరు మార్చకపోయి ఉంటే ఈరోజు వైఎస్సార్‌కి ఇంత అవమానం జరిగి ఉండేది కాదు.

**వైఎస్సార్సీపీలో వైఎస్సార్‌ని వెళ్లగొట్టారు!**

అసలు వైసీపీలో వైఎస్సార్ ను, విజయమ్మను అవమానిం చినవారే కదా పెద్ద వాళ్లు. YSRCPలో YSRని ఎప్పుడో వెళ్ల గొట్టారు! ఇప్పుడు ఉన్నది కేవలం Y అంటే వైవీ సుబ్బారెడ్డి, S అంటే సాయిరెడ్డి, R అంటే రామకృష్ణారెడ్డి మాత్రమే ఉన్నారు. వైఎస్సార్‌లాగా అసెంబ్లీలో పోరాడటం మీకు చేత కాదులే.. మీకు మీడియా పాయింటే ఎక్కువ.

మీరు మాట్లాడుతున్న పక్క రాష్ట్రం తెలంగాణలో, కాంగ్రెస్ పార్టీ రుణమాఫి చేసినందుకు గర్వపడుతున్నాం. మరి మీరు రైతులను నిలువునా మోసం చేసింది నిజం కాదా ? మూడు వేల కోట్లతో ప్రతి ఏడాది ధరల స్థిరీకరణ నిధి అన్నారు. నాలుగు వేల కోట్లతో ప్రతి ఏడాది పంట నష్ట పరిహారం అన్నారు. ఇక వైఎస్సార్ జలయజ్ఞం పథకానికి తూట్లు పొడిచారు. మద్యపాన నిషేధం అని దగా చేశారు. మీ కంటే మోసగాళ్లు.. విశ్వసనీయత కోల్పోయిన వాళ్లు ఉంటారా..?

మీ వ్యక్తిగత ప్రయోజనాల కోసం శరీరంలో అణువణువునా పిరికితనం పెట్టుకున్న మీరు బీజేపీతో అక్రమ సంబంధం పెట్టుకున్నారు. రాష్ట్ర ప్రయోజనాలను, వైఎస్సార్ వ్యతిరేకించిన బీజేపీకి తాకట్టుపెట్టారు! మీ అహంకారమే మీ పతనానికి కారణమంటూ జగన్ ను దుయ్యబట్టారు.

అవనిగడ్డ హై స్కూల్‌లో విద్యార్థులతో కలిసి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం చేస్తున్న కృష్ణాజిల్లా కలెక్టర్ బాలాజీ





వైఎస్ విజయమ్మతో.. జేసీ ప్రభాకర్ రెడ్డి మర్యాద పూర్వక భేటీ..




రాజ్ భవన్‌లో గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 30, జులై 2024

# వాలంటీర్ల వ్యవస్థను రద్దు చేయాలి!

- రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశంలో తీర్మానం
- ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ డిమాండ్

విజయవాడ, మహానాడు :

గ్రామ, వార్డు వాలంటీర్ల వ్యవస్థను రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్, సర్పంచుల సంఘాలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఏక గ్రీవంగా రాష్ట్ర కమిటీ తీర్మానించిందని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు వై.వి.బి రాజేంద్ర ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం అధ్యక్షులు వానపల్లి లక్ష్మీ ముత్యాలరావులు అన్నారు. విజయ వాడలోని బాలోత్సవ భవన్లో జరిగిన రాష్ట్రస్థాయి కార్య వర్గ సమావేశంలో ఈ తీర్మానాలు చేసినట్లు వారు పేర్కొన్నారు.

ఈ సమావేశంలో... స్థానిక సంస్థల ప్రజాప్రతి నిధులు సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి,ఎంపీపీ, జిల్లా పరిషత్ చైర్మన్, కౌన్సిలర్, కార్పొరేటర్, చైర్మన్, మేయర్ల ఒక నెల గౌరవ వేతనాన్ని అమరావతి అభి వృద్ధికి విరాళంగా ఇవ్వాలని తీర్మానించారు. గౌరవ వేతనం ప్రతి నెల వారి సొంత అకౌంట్లోకి వేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గతంలో మాదిరే గ్రామా




లలో పని చేస్తున్న గ్రీన్ అంబాసిడర్లకు కేంద్ర ప్రభు త్వమే జీతాలు చెల్లించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఉపాధి హామీ నిధులను 90%-10% రేషియోతో అవ కాశం ఇవ్వాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.

స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు సంవత్సరంలో ఒకరోజు తిరుమల దర్శనానికి అవకాశం కల్పించాలని తీర్మానాలు చేశారు. అలాగే భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాపరెడ్డి, ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి పగడాల రమేష్, తదితర సభ్యులు పాల్గొన్నారు.

# మదనపల్లి ఫైల్స్ దోషులను వదలిపెట్టం

- ఇప్పటికే ఇద్దరు ఆర్డీఓలు,సీనియర్ అసిస్టెంట్ సస్పెన్షన్
- త్వరలో రాజముద్ర,క్యుఆర్ కోడ్ తో కూడిన కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలు జారీ
- భూములు భూములు అన్యాక్రాంతం కాకుండా ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ తెచ్చే ఆలోచన
- ఉమ్మడి చిత్తూరు,నెల్లూరు,ఒంగోలు జిల్లాల్లో రెవెన్యూ ఉన్నతాధికారుల పర్యటనలు
- జగన్ బొమ్మ ఉన్నసర్వే రాళ్ళకు 650 కోట్లు,పాస్ పుస్తకాలకు 13 కోట్లు వృధా చేశారు
- 7వేల గ్రామాల్లో జరిగిన భూముల రీసర్వేను గ్రామ సభల ద్వారా పున:పరిశీలన చేస్తాం
- సీఎం ఆదేశాల ప్రకారం రెవెన్యూ శాఖలో ప్రక్షాళనకు త్వరలో శ్రీకారం
- రాష్ట్ర రెవెన్యూ,రిజిస్ట్రేషన్లు,స్టాంపుల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్

అమరావతి,మహానాడు:

అన్నమయ్య జిల్లా మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ రికార్డులు,దస్త్రాల దహనం కేసులో ఎంతటి వారున్నా వదిలిపెట్టేది లేదని రాష్ట్ర రెవన్యూ, రిజిస్ట్రేషన్లు మరియు స్టాంపుల శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు.

సోమవారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు రెవెన్యూ శాఖపై సమీక్ష నిర్వహించి మదనపల్లి సంఘటనలో బాధ్యులపై చర్యలు,అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన చర్యలు,రెవెన్యూ శాఖలో ప్రక్షాళన ఆవశ్యకత,అసైండ్ భూములు అన్యాక్రాంతం కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై దిశా నిర్దేశం చేశారని చెప్పారు.

అనంతరం సచివాలయం నాల్గవ భవనంలో మంత్రి సత్యప్రసాద్ మీడియా సమావేశంలో ఆ వివ రాలను వెల్లడించారు. మదనపల్లి సంఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించి రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పి సిసోడియాను మూడు రోజుల పాటు అక్కడే ఉంచి పూర్తి స్థాయి విచారణ చేయించగా ఆయన విచారణ నివేదికను సోమవారం ప్రభుత్వానికి సమర్పించారని చెప్పారు.ఈ సంఘటనకు సంబంధించి ఇప్పటికే గత ఆర్డీఓ సహా ప్రస్తుత ఆర్డీఓను,ఒక సీని యర్ అసిస్టెంట్‌ను సస్పెండ్ చేయడం జరిగిందన్నారు.

ఈ సంఘటన విద్యుత్ షార్టు సర్క్యూట్ వల్ల జరిగింది కాదని కుట్రపూర్వకంగానే జరిగిందని ఇప్పటి వరకూ జరిగిన విచారణను బట్టి తెలుస్తోందని,ఇంకా పూర్తి విచారణ జరుగుతోందని దీనితో సంబంధం ఉన్న ఎంతటి వారినైనా వదిలిపెట్టే ప్రసక్తి లేదని మంత్రి అనగాని సత్యప్రసాద్ పునరుద్ఘా టించారు.

## జిల్లాల్లో రెవెన్యూ శాఖ అధికారుల పర్యటనలు..

మదనపల్లెలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి అనుచరుల బాధితులు భారీగా వందల సంఖ్యలో తరలి వచ్చి ఫిర్యాదులు ఇచ్చారని అదే విధంగా వైసిపి నేతలు,రాష్ట్ర వ్యాప్తంగా భూఅక్రమాలకు పాల్పడ్డారని వాటన్నిటిపైనా విచారణ జరిపిస్తామని చెప్పారు.ముఖ్యంగా ఉమ్మడి చిత్తూరు,విశాఖ,నెల్లూరు,ప్రకాశం జిల్లాల్లో ఎక్కువ భూదందాలు జరిగాయని, వ్యవస్థల మీద నమ్మకం కలగాలి అంటే ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని సీఎం స్పష్టం చేశారని అన్నారు.

ముందుగా నాలుగు ప్రాంతాల్లో రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పి సిసోడియా, సిసిఎల్ఏ జి.జయలక్ష్మితో పాటు ఇతర అధికారులు పర్యటిస్తారని




ఆతదుపరి మిగతా జిల్లాల్లోను పర్యటించి భూఅక్రమాలకు సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరిస్తారని చెప్పారు.అదే విధంగా గత ప్రభుత్వం ప్రవేట్ వ్యక్తులకు దోచిపెట్టిన భూములను అవసరాలకు వాడకుండా దుర్వినియోగం చేస్తే ఆయా కేటాయింపులు రద్దు చేసే అంశంపై కూడా సియం సమీక్షించినట్టు తెలిపారు.

మదనపల్లి లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా రెవెన్యూ శాఖను పూర్తిగా ప్రక్షాళన చేయా ల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి వర్యుల సమీక్షలో స్పష్టం చేశారని ఆదిశగా త్వరలో తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి సత్య ప్రసాద్ పేర్కొన్నారు. ప్రజల నుండి వచ్చే ఫిర్యాదుల్లో సుమారు 80 శాతం భూ సంబంధిత వివాదాలే ఉంటున్నాయని కావున రెవెన్యూ కార్యాలయాల్లో భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తామని అన్నారు.

నేరాలు జరగ కుండా చూడడంతో పాటు నేరాలు చేసిన వారిని సకాలంలో శిక్షించడం కూడా ముఖ్యమని అందుకే ల్యాండ్ గ్రాబింగ్ నియంత్రణకు గుజరాత్ తరహా చట్టాన్ని అధ్యయనం చేస్తున్నట్టు తెలిపారు.

## త్వరలో రాజముద్ర,క్యూఆర్ కోడ్‌తో కూడిన కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలు..

త్వరలో రాజముద్ర,క్యూఆర్ కోడ్ తో కూడిన కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలను రైతులకు అందించడం జరుగుతుందని రెవెన్యూ మంత్రి సత్య ప్రసాద్ వెల్లడించారు.ఆ క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేస్తే ఆపొలం వివరాలతో పాటు ఆపొలానికి దారి చూపే విధానం తెస్తామని చెప్పారు.గత సియం జగన్ పొటోతో పాస్ పుస్తకాలు ఇచ్చేందుకు 13కోట్ల రూ.లు ఖర్చు చేశారని ఆనిధులతో రెవెన్యూ శాఖలో అనేక మార్పులు, సంస్క రణలు తేవచ్చని అన్నారు.

## అసైండ్ భూముల అక్రమాలపై సమగ్ర లెక్కలు..

గత ప్రభుత్వంలో చుక్కల భూముల విషయంలో అనేక అక్రమాలు జరిగాయని ఒక మెమో ద్వారా అధికారాలు మార్చి అక్రమాలకు ఊతమిచ్చారని, సంస్క రణల పేరుతో కొత్త చట్టాలు తెచ్చి అక్రమాలకు పాల్పడిన విధానంపై కూడా సియం సమీక్షించినట్టు మంత్రి సత్య ప్రసాద్ మీడియాకు వివరించారు.ఆన్లైన్ విధానంతో అనేక అక్రమాలు చేశారని,22ఎలో పెట్టడం తొలగించడం, సులభంగా సర్వే నంబర్లను మార్చడంతో లెక్కలేనన్ని అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు.

అంతేగాక తహసిల్దార్ కార్యాలయంల్లో పాస్ వర్డ్‌ను ఎవరికి పడితే వారికి ఇవ్వడంతో వ్యవస్థలు విధ్వంసం అయ్యాయని పేర్కొన్నారు.అసైండ్ భుములు సామాన్యుల నుండి రాజకీయ నేతల చేతుల్లోకి వెళ్ళా యని ఈవిషయంలో చాలా అక్రమాలు జరిగాయని, కొత్త చట్టం మూలంగా పేదలకు మంచి జరగకపోగా రాజకీయనేతలు లబ్ధి పొందారని తెలిపారు. ఎస్సీల చేతుల నుండి భూములు ఎక్కడికి వెళ్ళాయని దానిపై పూర్తి నివేదకలు సిద్ధం చేయాలని,22ఎలో ఎన్ని పెట్టారు.ఎన్ని తీసేశారు ఎన్ని చోట్ల అటువంటి లావాదేవీలు జరిగాయనే దానిపై సమగ్ర లెక్కలు సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారని మంత్రి సత్య ప్రసాద్ చెప్పారు.

అంతేగాక పేదల ఇళ్ళ స్థలాల విషయంలో ఆభూమి లావాదేవీలు ఎప్పుడు జరిగాయి, ప్రభుత్వం కొనడానికి ముందు ఆభూమి ఎవరి దగ్గర ఉంది తర్వాత ఎవరు కొన్నారు,అక్కడ అసలు ఆభూమి ధర ఎంత ఉంది,ప్రభుత్వానికి ఎంతకు అమ్మారు అనే వివరాలు పూర్తిగా సేకరించాలని సియం ఆదేశించి నట్టు రెవెన్యూ మంత్రి చెప్పారు.

ముఖ్యంగా ఉమ్మడి చిత్తూరు, విశాఖ,నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో ఎక్కువ భూ దందాలు జరిగాయని , వ్యవస్థల మీద నమ్మకం కలగాలి అంటే ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని సియం స్పష్టం చేశారని అన్నారు.అదే విధంగా గత ప్రభుత్వం ప్రవేట్ వ్యక్తులకు దోచిపెట్టిన భూములను అవసరాలకు వాడకుండా దుర్వినియోగం చేస్తే ఆయా కేటాయిం పులు రద్దు చేసే అంశంపై కూడా సియం సమీక్షించి నట్టు తెలిపారు.

## రీసర్వే తప్పులు సరి చేసేందుకు గ్రామ సభలు..

గత ప్రభుత్వ హయాంలో 7 వేల గ్రామాల్లో భూముల రీసర్వే చేశారని అవి వాస్తవంగా జరిగాయా లేదా అనే దానిపై గ్రామ సభలు ద్వారా పున:సమీక్ష చేయడం జరుగుతుందని రెవెన్యూ మంత్రి సత్య ప్రసాద్ స్పష్టం చేశారు.రాష్ట్రంలో రీసర్వే పేరుతో జగన్ బొమ్మతో కూడిన 77 లక్షల సర్వే రాళ్ళను పాతారని అందుకు 650 కోట్ల రూ.ల ప్రజా ధనాన్ని దుర్విని యోగం చేశారని ప్రస్తుతం ఆరాళ్ళను తొలగించాలన్నా 15 కోట్లకు పైగా ఖర్చు అవుతుందని అన్నారు. ఆరాళ్ళను అదనపు భారం పడకుండా ఏం చేయాలి ఎలా ఉపయోగించుకోవాలో ఆలోచన చేయాలని సియం ఆదేశించినట్టు తెలిపారు.

రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పి సిసోడియా మాట్లాడుతూ మదనపల్లి సంఘటన షార్టు సర్క్యూట్ వల్ల జగిగింది కాదని నూరు శాతం కుట్రపూరితంగానే జరిగిందని తాను విశ్వసిస్తున్నట్టు స్పష్టం చేశారు.ఫోరెన్సిక్ నివేదిక వచ్చాక అన్ని వాస్తవాలు వెలుగులోకి వస్తాయని అన్నారు.

కొంతమంది తహసిల్దార్ల ఫోర్జరీ సంతకాలతో కూడిన ధస్త్రాలను ఆఫైళ్ళలో పెట్టారని చెప్పారు.ఈ ఘటనలో సుమారు 2వేల 445 దస్త్రాలు కాలిపోయా యని, సబ్ కలక్టర్ కార్యాలయంలో సిసి కెమెరాలు కూడా పనిచేయడం లేదని కావున కుట్రపూరితంగానే సంఘటన జరిగిందని సిసోడియా పునరుద్ఘాటించారు.




సికింద్రాబాద్ బోనాలు వేడుకల్లో భాగంగా మాజీ డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుల్ల పద్మారావు గౌడ్, బీ.ఆర్.ఎస్. యువ నేత తీగుల్ల రామేశ్వర్ గౌడ్, కార్పొరేటర్లు, నాయకులతో కలిసి వివిధ పలహారం బండ్ల ఊరేగింపులో పాల్గొన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలోని వివిధ ఆలయాలను సందర్శించి ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# మధ్యాహ్నం పథకానికి 'డొక్కా సీతమ్మ' పేరు హర్షణీయం

- నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డా.గొట్టిపాటి లక్ష్మీ

దర్శి, మహానాడు :



ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం కొత్త వరవడికి, భావితరాల సేవలకు నాంది పలికిందని, దాన్లో భాగంగానే అన్నదాతలకు, అన్నదానానికి స్ఫూర్తి ప్రదాత, అపర అన్నపూర్ణ అయిన కీర్తిశేషురాలు "డొక్కా సీతమ్మ" పేరుని "మధ్యాహ్నం భోజన పథకానికి" ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నామకరణం చేయటం హర్షించదగ్గ విషయమని నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డా ఎఎ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు.

ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ.. స్వాతంత్రం రాక పూర్వం నుంచి డొక్కా సీతమ్మ తూ.గో జిల్లాలో లంకల గన్నవరం గ్రామ కేంద్రంగా అప్పట్లో బాటసారులకు అడిగిందే తడువుగా ఆమె, ఆమె కుటుంబ సభ్యులు వంటలు వండి ఉచితంగా అన్నదానం చేసేవారని, అలానే అక్కడి లంకల్లో వరదలు వచ్చిన సందర్భాల్లో కూడా వంటలు వండి పడవల్లో తీసుకెళ్లి అక్కడ ఉన్న బాధిత ప్రజలకు అన్నదానం చేసేవారు. అలానే బ్రిటిష్ వారికి కూడా ఆకలి సమయంలో భోజనాలు అందించే వారిని, "అపర అన్నపూర్ణ"గా ఆమె ప్రపంచవ్యాప్తంగా అన్నదానానికి స్ఫూర్తి ప్రదాతగా నిలిచిందన్నారు. అటువంటి ఆమె పేరును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం "మధ్యాహ్న బడి భోజన పథకానికి" పెట్టటాన్ని నాతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారని డా. లక్ష్మీ గారు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఆమె పేరును చాటి చెప్పే విధంగా గత ప్రతిపక్షంలో కొణిదెల పవన్ కళ్యాణ్ వివిధ కార్యక్రమాలు చేయడం జరిగిందని, అలానే ఆమె పేరు ప్రభుత్వ పథకానికి పెట్టడంలో కీలక పాత్ర పోషించిన రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ కృషి వెలకట్టలేనిదని, ఆంధ్రప్రదేశ్ కు, భారతదేశానికి, స్ఫూర్తి ప్రదాతలుగా నిలిచి, వివిధ రంగాల్లో సేవలు అందించి పేరు ప్రఖ్యాతలు గడించిన పెద్దలు, కీర్తిశేషుల పేర్లు పెట్టడంలో దేశంలోనే ప్రముఖ స్థానం వహించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు దర్శి ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

# పెదవాల్తేరులో యువతి కిడ్నాప్..

విశాఖపట్నం, మహానాడు:

ప్రేమ పేరుతో మాయ మాటలు చెప్పి మైనర్ ను కిడ్నాప్ చేసిన ఘటన ఎంవీపీ పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. దీనికి సంబంధించి ఎంవీపీ పోలీ సులు తెలిపిన వివరాల ప్రకారం పాతపట్నంకు చెందిన శోభనాపురపు యువరాజు సుజాతనగర్లో ఓ టైల్స్ దుకాణంలో పనిచేస్తున్నాడు.



పెదవాల్తేరుకు చెందిన మైనర్ బాలికను సోషల్ మీడియా ద్వార పరిచయం చేసుకున్నాడు. అతని మాయమాటలతో ప్రేమ పేరుతో అమ్మాయి తల్లిదండ్రులకు చెప్పకుండా అమ్మాయిని ఇంటి నుండి తీసుకు వెళ్లిపోయాడు. దీంతో అమ్మాయి తల్లిదండ్రులు అమ్మాయి ఆచూకీ కోసం అన్ని చోట్లా గాలింపు చర్యలు చేపట్టారు. అమ్మాయి ఆచూకీ లభించకపోవడంతో ఆదివారం ఎంవీపీ పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు కిడ్నాప్ కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | మంగళవారం 30, జులై 2024

## శ్రీశైలం డ్యాం గేట్లు ఎత్తివేత

(మొదటిపేజీ తరువాయి..)

శ్రీశైలం కుడి, ఎడమ గట్టు విద్యుత్తు కేంద్రాల ద్వారా 54,772 క్యూసెక్కులు, శ్రీశైలం డ్యాం మూడు క్రస్టుగేట్ల ద్వారా 76,056 క్యూసెక్కుల నీటిని సాగర్ జలాశయానికి వదులుతున్నారు. శ్రీశైలం నీటిమట్టం 879.00 అడుగులకు పెరిగింది. ఇది 184 టీఎంసీలకు సమానంగా ఉంది. సాగర్ నీటిమట్టం 512.00 అడుగులకు పెరిగింది. ఇది 136.1274 టీఎంసీలకు సమానంగా ఉంది.

కర్ణాటక కృష్ణా తీర ప్రాంతంలో భారీగా వర్షాలు పడటంతో, దిగువ కృష్ణా జలాశయాలైన ఆల్మట్టి, నారాయణపూర్, జూరాల, రోజా, తుంగభద్ర, శ్రీశైలం ప్రాజెక్టులన్నీ గరిష్టస్థాయికి చేరువై నిండు కుండల్లా మారాయి. జూరాల,



రోజా నుంచి శ్రీశైలం జలాశయానికి 4,52,583 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుంది.

సాగర్ జలాశయానికి మరో 12 గంటల్లో వరద నీరు భారీగా పెరిగే అవకాశం ఉంది.






## సి.నారాయణరెడ్డి తెలుగు జాతికి గర్వకారణం

- విశ్వంభర డా.సి.నారాయణ రెడ్డి జాతీయ సాహిత్య పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,

కవిగా, వైస్ చాన్సలర్‌గా, రాజ్యసభ సభ్యుడిగా నారాయణరెడ్డి ఎన్నో సేవలు అందించారు. సి. నారాయణరెడ్డి ఒక తెలంగాణకే పరిమితం కాదు. ఆయన తెలుగు జాతికి గర్వ కారణం. మారుమూల ప్రాంతం నుంచి తెలుగు జాతి గర్వించదగ్గ స్థాయికి ఎదిగారు.వారి జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం.

వారు కేవలం యధాలాపంగా రచనలు చేయలేదు. ప్రతీది లీనమై రచించారు. అందుకే ఆయన రచనలను మనం ఇప్పటికీ గుర్తు చేసుకుంటున్నాం. సి.నారాయణ రెడ్డి జ్ఞాపకార్థం ఏం చేయాలో త్వరలోనే ప్రభుత్వం నిర్ణయం




తీసుకుంటుంది. ఎవరైనా వారి రచనలను గ్రంథరూపం చేయాలనుకుంటే రాష్ట్ర ప్రభుత్వం తరపున సహకారం అందిస్తాం.

నంది అవార్డులంత గొప్పగా డిసెంబర్ 9న గద్దర్ అవార్డులు ఇస్తామని గతంలో ఈ వేదికగా ప్రకటించా. కానీ సినీరంగం నుంచి ఎలాంటి స్పందన రాలేదు. గద్దర్ అవార్డుల అంశంపై సినీరంగ ప్రముఖులు ప్రతిపాదనలతో ముందుకు రావాలని కోరుతున్నా. సాహిత్య పురస్కార గ్రహీత శివశంకరి కి నా అభినందనలు.

## ఒకటో తేదీనే 100 శాతం పింఛన్లు పంపిణీ

- పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు

నరసరావుపేట, మహానాడు:

పల్నాడుజిల్లా లోని పింఛనుదారులందరికీ ఆగస్టు 1వ తేదీనే పింఛన్లు పంపిణీ కావాలని, ఆ దిశగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. అందు బాటులో లేని లబ్ధిదారులకు రెండవ తేదీన పింఛన్లు పంపిణీ చేయాలని స్పష్టం చేశారు. సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయంలో పింఛన్ల పంపిణీపై జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 1,2 తేదీల్లో మొత్తం పింఛన్లు పంపిణీ కావాలని, ఈ విషయాన్ని ప్రతి గ్రామం, వార్డులో ముందస్తు ప్రచారం చేపట్టాలని అన్నారు. పింఛను డబ్బులను ఈ నెల 31న డ్రా చేసి సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఆగస్ట్ 1వ తేదీ ఉదయం 5.00గం.ల నుంచి పింఛన్లు పంపిణీ కావాలని కలెక్టర్ తేల్చి చెప్పారు.

పింఛనుదారులు ఒకే బ్యాంకు నుంచి పింఛను పొందడం వలన, పింఛను పొందడంలో కాస్త జాప్యం జరిగే అవకాశం ఉందని, అటువంటి సమస్య లేకుండా తమ సమీప బ్యాంకు నుంచి లబ్ధిదారులు పింఛనును పొందేలా తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. మండల ప్రత్యేక అధికారులు పెన్షన్ పంపిణీలో పాల్గొనాలి అని తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు డి.ఎల్.డి.ఓ, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు 2029 కల్లా గృహాలు

- వంద రోజుల్లో 1.25 లక్షల గృహాలు
- ఏడాదిలో 8.25 లక్షల గృహ నిర్మాణాల లక్ష్యం
- లబ్ధిదారులకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు స్థలం
- రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి

అమరావతి, మహానాడు :

రాష్ట్రంలో అర్హులైన నిరుపేదలందరికీ 2029 కల్లా శాశ్వత గృహ వసతిని కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉన్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. సోమవారం రాష్ట్ర సచివాలయం పబ్లిసిటీ సెల్లో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ...

### వంద రోజుల్లో 1.25 లక్షల గృహాలు

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గృహ నిర్మాణ శాఖ అధికారులతో సమీక్ష జరిగిందని, ఈ సమీక్షలో రాష్ట్రంలోని గృహ నిర్మాణ స్థితిగతులపై సుదీరంగా చర్చించి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చేలా పలు నిర్ణయాలు తీసుకోవడంతో పాటు లక్ష్యాలను కూడా నిర్థేశించారన్నారు. రానున్న వంద రోజుల్లో 1.25 లక్షల గృహాలు, ఏడాదిలో 8.25 లక్షల గృహ నిర్మాణాలు పూర్తిచేయాలనే లక్ష్యాన్ని నిర్థేశించడం జరిగిందన్నారు.

### గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు

హైదరాబాదులోని సంజీవరెడ్డి నగర్, కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు తరహాల్లో కేంద్ర పథకాల ఆసరాతో మద్యతరగతి, దిగువ మధ్య తరగతి వర్గాలకు, జర్నలిస్టులకు సరసమైన ధరలకే ఇళ్లను నిర్మించాలని ఆదేశించారని, అందుకు తగ్గట్టుగా త్వరలోనే సర్వే నిర్వహించి కార్యాచరణ ప్రణాళికను రూపొందించనున్నట్లు మంత్రి తెలిపారు. ఇకపై కొత్త లబ్ధిదారులకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు స్థలం ఇవ్వాలని



ప్రభుత్వం నిర్ణయించిదన్నారు. గత ప్రభుత్వం ఇళ్ల పట్టాల కోసం భూసేకరణ జరిపి లే అవుట్లు వేయని స్థలాల్లోనూ పేదలకు 3 సెంట్ల ఇళ్ల స్థలం ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందన్నారు.

### మౌళిక సదుపాయాలు కల్పించండి

గత ప్రభుత్వం ఎన్టీఆర్ ఇళ్ల లబ్ధిదారుల విషయంలో పక్షపాత పూరితంగా వ్యవహరించి పూర్తి అయిన ఇళ్లకు కూడా చెల్లింపులు చేయలేదన్నారు. ఇటువంటి బాధిత లబ్ధిదారులకు వెంటనే చెల్లింపులు జరపాలని ముఖ్యమంత్రి ఆదేశించారని తెలిపారు. పోలవరం ఆర్ అండ్ ఆర్ కింద ఇళ్ల నిర్మాణాన్ని గృహ నిర్మాణ శాఖకు అప్పగించే అంశంపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారన్నారు. గత ప్రభుత్వం ఇళ్ల స్థలాలిచ్చి, మౌలిక సదుపాయాలను కల్పించ లేదని, అటు వంటి లేవుట్లలో కూడా మౌళిక సదుపాయాలు కల్పించాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు తెలిపారు.

2014-19 మరియు 2019-24 మధ్య పోల్చితే గృహనిర్మాణ పథకంలో గత ప్రభుత్వ హయాంలో 9 నుండి 10 వేల కోట్ల వరకూ పేదలకు అన్యాయం జరిగిందని, పేదల ప్రభుత్వం అని చెప్పుకున్న వైసిపి ప్రభుత్వం ఆర్థిక లాభాన్ని పేదవారికి అందకుండా చేసిందన్నారు. నా ఎస్సీ, ఎస్టీ, బిసి అని చెప్పుకునే గత ముఖ్యమంత్రి వారికి కూడా ఎలాంటి అదనపు లబ్దిలేకుండా చేశారన్నారు. 2014-19 మధ్య కాలంలో యూనిట్ ఖరీదు రెండున్నర లక్షలతో పాటు ఎస్సీ, ఎస్టీలకు అదనంగా రూ.50 లక్షల నుండి రూ.1.00 లక్షల వరకూ లబ్ధిచేకూర్చడం జరిగిందన్నారు.

కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.4.00 లక్షల యూనిట్ కాస్టుతో ఇళ్లను వచ్చే ఏడాది మార్చి నుండి మంజూరు చేయడం జరుగుతుందని ప్రకటించిన నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన వారిని గుర్తించి లబ్ధిచేకూర్చేందుకు త్వరలోనే సర్వే కూడా చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ పి.ఎం.ఏ.వై. పథకం ఆసరాతో చేపట్టిన గృహాల్లో ఇంకా 8 లక్షల గృహాలు ప్రగతిలో ఉన్నాయని, వాటి కూడా తమ ప్రభుత్వం పూర్తిచేయనున్నట్లు మంత్రి తెలిపారు. పిఎంఏవై 2.0 ప్రకారం కొత్తగా లబ్ధిదారులను ఎంపిక చేసి ఇళ్లను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. కోర్టు కేసుల్లో ఉండి ఇళ్లు నిర్మించుకోవడానికి అవకాశం లేని చోట, సంబంధిత లబ్దిదారులకు ఇళ్లు ఇచ్చే అవకాశం కొత్త పథకంలో ఇవ్వాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు.

## ఆయన జగన్ గోబెల్స్ రెడ్డి

- అధికారం ఉన్నప్పుడు జగన్ ఇంత గగ్గోలు పెట్టలేదు
- నేడు ఏదైనా చేసి పోగొట్టుకున్న అధికారం పొందాలని జగన్ రెడ్డి అతిగా ఆవేశపడుతున్నాడు
- 31 రాజకీయ హత్యలు అని అబద్దాలు చెప్పడం అవగాహన లేని మాటలు
- 31 రాజకీయ హత్యలు ఎక్కడ జరిగినవో ధైర్యం ఉంటే పేర్లు చెప్పాలి
- అవినీతి సంపాదన ఉందని ఢిల్లీకి ఎగేసుకుపోయి అభాసు పాలయ్యాడు
- జగన్ రెడ్డి మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య

మంగళగిరి,మహానాడు:

అవినీతి సొమ్ముతో ఢిల్లీకి ఎగేసుకుంటూ పోయి అక్కడ జగన్ రెడ్డి అభాసు పాలు అయ్యాడని.. జగన్ రెడ్డి మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య అన్నారు.

ఆయన జగన్ మోహన్ రెడ్డి కాదని... జగన్ గోబెల్స్ రెడ్డని.. ఆయన 11 ఛార్జ్ షీట్ లలో ముద్దాయిగా ఉండి.. కోర్టులకు హాజరుకు కాకుండా తప్పించుకుంటూ అబద్దాలు చెబుతున్నాడన్నారు. అబద్దాలు చెప్పే జగన్ కు అసలు మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. దమ్ముంటే 31 రాజకీయ హత్యలు ఎక్కడ జరిగినవో చెప్పాలన్నారు. ఇకనైనా జగన్ రెడ్డి కోర్టులకు హాజరై తన నిర్ధోషిత్వాన్ని నిరూపించుకోవాలన్నారు.

ఢిల్లీ వెళ్లి ఏదో చేయాలని చూసి అభాసు పాలు అయ్యాడు. జగన్ రెడ్డి పెద్ద అబద్దాల కోరు. ఏ2 ఎక్కడ ఉన్నాడో తెలియదు. సజ్జల ఎటు పోయాడో తెలియదు. జగన్ రెడ్డి మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది. 11 కేసుల్లో ఛార్జ్ సీట్లు ఎదుర్కొంటున్న వ్యక్తి ఈ జగన్. రూ.43 వేల కోట్లు కొట్టాశారని సీబీఐనే చెప్పింది. అందుకే 16 నెలలైనా బెయిల్ రాలేదు.

జగన్ నేటికీ ప్రతి శుక్రవారం కోర్టుకు వెళ్లాలి. అబద్దాలతో కోర్టులను మభ్యపెట్టి మాయ చేసి కోర్టులకు వెళ్లకుండా ఎగ్గొట్టి నీతులు వల్లిస్తారా? మీ కంటిలోని దూలాన్ని అట్టేపెట్టుకుని



ఎదుటి కంటిలోని నలుసుకోసం పాకులాడుతున్నారా? అధికారం పోయి 50 రోజులు అయినా మీ మీద ఉన్న కేసులపై ఎందుకు కోర్టులకు హాజరు కావడంలేదు జగన్ రెడ్డి ?

### జగన్ రెడ్డిపై ఉన్న 11 ఛార్జ్ షీట్‌లు

- 31/03/2012లో రూ.29 వేల50 కోట్లు అన్యాక్రాంతంగా జగన్ రెడ్డి కంపెనీల్లోకి వచ్చినట్లు సీఐబీ ఫస్ట్ ఛార్జ్ షీట్ నమోదు చేసింది
- 23/04/2012లో పోలేపల్లి సెజ్‌లో భూములను అరబిందో , హెటిరో సంస్థలకు కేటాయింపుల్లో రూ. 66 కోట్ల 30 లక్షలు అన్యాక్రాంతంగా వచ్చినట్లు రెండో ఛార్జ్‌షీట్ వేసింది
- 07/05/2012 మూడో ఛార్జ్ షీట్ వేశారు జగతి పబ్లికేషన్ లో రూ.9 కోట్ల 99 లక్షలు అక్రమంగా పెట్టుబడులు వచ్చినట్లు
- విశాఖలో రాంకీకి భూములు ఇస్తే ఆయన పదికోట్లు అక్రమ పెట్టుబడులు పెట్టాడు
- 31/ 08/2012 నాల్గోవ ఛార్జ్ షీట్ రూ. 854 కోట్లు మీ కంపెనీలో పెట్టారని 28 వేల ఎకరాలను నిమ్మగడ్డ ప్రసాద్ కు కట్టబెట్టారు
- 08/04/2013లో జగన్ కంపెనీల్లో 205 కోట్ల అన్యాక్రాంత పెట్టుబడులు వచ్చినట్లు ఐదోవ ఛార్జ్ షీట్ వేశారు.
- 10/09/2013 ఆరోవ ఛార్జ షీట్ రంగారెడ్డి జిల్లాలో ఇండియా సిమెంట్స్‌కు నిబంధనలకు విరుద్ధంగా నీటిని కేటాయించినందుకు మీ కంపెనీలో అక్రమ పెట్టుబడులు పెట్టారు
- 10/09/2013 ఏడోవ ఛార్జ్‌షీట్ 10,030 ఎకరాల సున్నపు రాయిని అక్రమంగా భారతీ సిమెంట్స్‌కు కేటా యించారు.
- 10/09/2013లో 8వ ఛార్జ్‌షీట్ తాడిపత్రిలో 231 ఎకరాల ప్రభుత్వ భూములను అక్రమంగా పెన్నాగ్రూపుకు కేటాయంచినందుకు వారు మీకు ఇచ్చిన నజరానా 68 కోట్లు
- 17/09/2013 9వ ఛార్జ్ షీట్ శంషాబాద్‌లో అక్రమంగా హిందూ టెక్ కంపెనీకి 250 ఎకరాలు అక్రమ భూ కేటాయింపులకు జగన్ కంపెనీల్లో అక్రమ పెట్టుబడులు రూ. 15 కోట్లు
- 17/0/2013 10వ ఛార్జ్ షీట్ లేపాక్షి హబ్ కు అక్రమ భూమి కేటాయింపులు... జగన్ కంపెనీల్లో రూ. 50 కోట్లు అక్రమ పెట్టుబడులు
- 17/09/2013 11వ ఛార్జ్ షీట్ హిందూ గ్రూప్ కు హౌసింగ్ స్కీమ్‌తో జగన్ కంపెనీల్లో 70 కోట్లు పెట్టుబడులు తీసుకున్నారు

ఇన్ని ఛార్జ్ షీట్లు ఉండి , ఇన్ని అబద్దాలు మాట్లాడే జగన్ కు అసలు మాట్లాడే నౌతిక హక్కు లేదు. రాష్ట్రం కూటమి పాలనలో ప్రశాతంగా ఉంది.. చంద్రబాబు పాలనలో పోలీసు వ్యవస్థ న్యాయంగా వెళుతుంది. జగన్ రెడ్డి క్రమం తప్పకుండా కోర్టుకు వెళ్లాలి.. కోర్టులో నిర్థోషిత్వాన్ని నిరూపించుకోవాలి. సామాన్యులు విచారణకు రాకుండా ఉంటే చట్టం ఊరుకుంటుందా... అలాగే జగన్ రెడ్డి కేసులను న్యాయస్థానం సమీక్షించి చర్యలు తీసుకోవాలి

### నీపై న్యాయస్థానాల వ్యాఖ్యలు నిజం కాదా జగన్ రెడ్డి?


- జగన్ రెడ్డిపై న్యాయస్థానాల వ్యాఖ్యలు

- జగన్ అక్రమాస్తుల కేసులో ఎందుకు జాప్యం జరుగుతోంది? ముఖ్యమంత్రి కాబట్టే ఆలస్యమా? సీఎం అయితే హాజరు మినహాయింపు అడుగుతారా? ట్రయల్ సుదీర్ఘంగా సాగుతుంటే మినహాయింపు ఎలా ఇస్తారు. విచారణ సవ్యంగా జరుగుతుంటే సమస్యలెందుకు వస్తాయి. సీబీఐ నాలుగు వారాల్లో అఫిడవిట్ దాఖలు చేయాలి.. జగన్ రెడ్డి బెయిల్ రద్దు చేయాలంటూ రఘురామకృష్ణరాజు దాఖలు చేసిన పిటిషన్ విచారణ సమయంలో సుప్రీంకోర్టు వ్యాఖ్యలు.
- రూ.43వేల కోట్ల మొత్తం దుర్వినియోగమైందని ఆరోపణ లున్న అక్రమాస్తుల కేసు ప్రజాధనంతో ముడిపడి ఉంది. నిందితుడి వ్యక్తిగత స్వేచ్ఛ కంటే సమాజ విశాల ప్రయోజనాలే ముఖ్యం. కేసులో సాక్ష్యులను ప్రభావితం చేయడానికి ఆధారాలను తారుమారు చేయడానికి అవకాశం ఉందని సీబీఐ వాదిస్తోంది. కేసు విచారణ ముగిసేంత వరకు జగన్ బెయిల్ పొందలేరు. ఉప ఎన్నికల్లో గెలుపొందిన అంశాలకు బెయిల్ కు సంబంధం లేదని 04.07.2012న జగన్ బెయిల్ పిటిషన్ కొట్టేసిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సముద్రాల గోవిందరాజులు
- ఇంత తక్కువ వ్యవధిలో అన్ని వేల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయి? 14-09-2012 న సుప్రీంకోర్టు వ్యాఖ్య.. ఒక వ్యక్తి కేవలం పదేళలో వేల కోట్ల రూపాయలు ఎలా సంపాదించారు. దర్యాప్తు పూర్తయ్యేదాకా బెయిల్ సాధ్యం కాదు 05-10-2012 న జగన్ బెయిల్ పిషన్ ను కొట్టివేస్తూ సుప్రీంకోర్టు వ్యాఖ్య
- అక్రమాస్తుల కేసుల్లో గైరాజరుకు ప్రథమ నిందితుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రతి వారం ఏదో ఒక కారణం చెబుతున్నారు. కేసు తదుపరి విచారణ జరిగే 31వ తేదీన తప్పనిసరిగా హాజరుకావాలి, లేకపోతే తగిన ఉత్తర్వులు జారీచేస్తాం. తప్పనిసరిగా రావాలని ఆదేశిస్తే తప్ప జగన్ హాజరు కావడం లేదు. ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దాఖలు చేసిన చార్జిషీటులో కూడా వ్యక్తిగతంగా హాజరు కావాల్సిందే.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | మంగళవారం 30, జులై 2024

## రొమాంటిక్ మెలోడీ ఆఫ్ ది సీజన్ డబుల్ ఇస్మార్ట్



డబుల్ ఇస్మార్ట్ నుంచి మొదటి రెండు సింగిల్స్ ఆడియన్స్ ని అద్భుతంగా అలరించి వైరల్ హిట్స్ అయ్యాయి. లీడ్ పెయిర్ రామ్ పోతినేని, కావ్య థాపర్ ల థర్డ్ సింగిల్ క్యా లఫ్డా విడుదలతో ఈ మాన్‌సూన్ మరింత రొమాంటిక్ మారింది. క్యా లఫ్డా ఒక అద్భుతమైన ట్రాక్, డిఫరెంట్ అండ్ యూనిక్ కంపోజిషన్ తో ఇన్స్టంట్ ఇంపాక్ట్ చూపిస్తుంది. డైనమిక్ వోకల్స్ తో పెర్ఫార్మెన్స్ టెక్నో బీట్‌లను అద్భుతంగా బ్లెండ్ చేశారు సంగీత దర్శకుడు మణి శర్మ. ఈ పాట ఇన్స్టంట్ గా లిజినర్స్ కు ఎనర్జీ ఇస్తుంది. వెరీ లైవ్లీ మూడ్ లో అలరించింది. ట్రాక్ బ్యాలెన్స్ హుక్ లైన్‌ను కలిగి ఉంది, ప్రోగ్రామింగ్ సూపర్ కూల్ ఫ్లెయిర్‌తో వుంది. పాట మొత్తం చార్మ్ ని యాడ్ చేసింది. క్యా లఫ్డా ఎంజాయ్ బుల్ మాత్రమే కాకుండా మెమరబుల్ ఎక్స్ పీరియన్స్ ని అందిస్తోంది. ధనుంజయ్ సీపాన, సింధూజ శ్రీనివాసన్ రొమాంటిక్ టచ్‌తో తమ వోకల్స్ అందించారు.



## “రాజా సాబ్” ఫ్యాన్ ఇండియా గ్లింప్స్

రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి రూపొందిస్తున్న క్రేజీ మూవీ “రాజా సాబ్” ఫ్యాన్ ఇండియా గ్లింప్స్ ను రిలీజ్ చేశారు. ఈ గ్లింప్స్ అందరినీ థ్రిల్ చేస్తోంది. ప్రభాస్ వింటేజ్ లుక్ లో ఛార్మింగ్ గా కనిపించారు. “రాజా సాబ్” సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ లో నిర్మాత టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. వివేక్ కూఛిబొట్ల సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ప్రభాస్ ఇప్పటిదాకా చేయని రొమాంటిక్ హారర్ జానర్ లో “రాజా సాబ్” సినిమాను దర్శకుడు మారుతి రూపొందిస్తున్నారు. “రాజా సాబ్” సినిమాను వచ్చే ఏడాది ఏప్రిల్ 10న తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడ, హిందీలో విడుదల చేయబోతున్నట్లు ఫ్యాన్ ఇండియా గ్లింప్స్ ద్వారా మేకర్స్ అనౌన్స్ చేశారు. బ్యాక్ టు బ్యాక్ బ్లాక్ బస్టర్ మూవీస్ తో సక్సెస్ కు కేరాఫ్ గా మారిన ప్రెస్టీజియస్ బ్యానర్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ “రాజా సాబ్” సినిమాను భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్ తో ఎక్కడా రాజీపడకుండా గ్రాండ్ గా ప్రొడ్యూస్ చేస్తోంది. “రాజా సాబ్” సినిమా తమ సంస్థలో ఒక మెమొరబుల్ మూవీగా మిగిలిపోయేలా నిర్మిస్తోంది. “రాజా సాబ్” సినిమా షూటింగ్ 40 పర్సెంట్ పూర్తయింది. ఆగస్టు 2వ తేదీ నుంచి మరో భారీ షెడ్యూల్ ప్రారంభించబోతున్నారు. డార్లింగ్ ఫ్యాన్స్‌కు ఎప్పటికీ గుర్తుండిపోయేలా ప్రభాస్‌ను స్క్రీన్ మీద ప్రెజెంట్ చేయ బోతున్నారు డైరెక్టర్ మారుతి.

## ‘అలనాటి రామచంద్రుడు’ క్లాసిక్, యూనివర్సల్ లవ్ స్టోరీ: మోక్ష

యంగ్ అండ్ ట్యాలెంటెడ్ కృష్ణ వంశీ, మోక్ష లీడ్ రోల్స్ లో నటిస్తున్న లవ్ ఎంటర్ టైనర్ ‘అలనాటి రామచంద్రుడు’.



చిలుకూరి ఆకాష్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని హైనివా క్రియేషన్స బ్యానర్ పై హైమావతి, శ్రీరామ్ జడపోలు నిర్మిస్తున్నారు. ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ కి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఆగస్ట్ 2న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరోయిన్ మోక్ష విలేకరుల సమావేశంలో మూవీ విశేషాలని పంచుకున్నారు. నేను బెంగాలీ అమ్మాయిని. కోల్‌కాతా నుంచి వచ్చాను. తెలుగులో నా మొదటి సినిమా లక్కీ లక్ష్మణ్. అలనాటి రామచంద్రుడు నా రెండో సినిమా. గత రెండేళ్ళుగా తెలుగు మలయాళం తమిళ పరిశ్రమల్లో పని చేస్తున్నాను. తెలుగు అర్థం అవుతుంది. మాట్లాడటం కూడా చాలా వరకూ వచ్చింది. అలనాటి రామచంద్రుడు కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. అలనాటి రామచంద్రుడు లో నా క్యారెక్టర్ పేరు ధరణి. ఇదొక కమర్షియల్ పోయిటిక్ మూవీ. ట్రైలర్ చూస్తే బ్యూటీఫుల్ పోయిట్రీ వుంటుంది. నా క్యారెక్టర్ చాలా హైపర్, అల్లరిగా వుంటుంది, దర్శకుడు ఏం చెప్పారో అదే అద్భుతంగా ప్రజెంట్ చేశారు. చాలా బ్యూటీఫుల్ క్యారెక్టరైజేషన్, ప్రతి అమ్మాయి రిలేట్ చేసుకునేలా వుంటుంది.ఈ సినిమాలో నాకు చాలా మంచి డైలాగులు వున్నాయి. ఈ సినిమా కోసం చాలా హార్డ్ వర్క్ చేశాం. సెకండ్ హాఫ్ కంప్లీట్ గా మనాలిలో వుంటుంది. షూటింగ్ లో చాలా ఛాలెంజ్స్ ఎదురుకున్నాం. వింటర్ లో మైనస్ డిగ్రీలలో షూటింగ్ చేశాం. ఈ కథలో నేచర్ ఒక ఫీలాసఫీ గా వుంటుంది, ఆ నేచర్ క్యాప్చర్ చేయడం సవాల్ గా అనిపించింది. ఇందులో హీరో క్యారెక్టర్ కి పర్ఫెక్ట్ గా సరిపోయే టైటిల్ ఇది. ఇందులో తనది స్వార్థం లేని ప్రేమ. ప్రజెంట్ జనరేషన్ లో శ్రీరాముని క్యారెక్టర్ తో హీరో క్యారెక్టర్ ని కోరిలేట్ చేసుకునేలా వుంటుంది. ఇదొక క్లాసిక్ యూనివర్సల్ లవ్ స్టోరీ.



## ‘పరదా’ నుంచి రత్నమ్మగా ఫస్ట్ లుక్

“సినిమా బండి”సినిమాతో ప్రశంసలు అందుకున్న దర్శకుడు ప్రవీణ్ కాంద్రేగుల తన రెండవ చిత్రం ‘పరదా’తో మరో అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతున్నారు. లేడి ఓరియెంటెడ్ కథాంశంతో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో వెరీ ట్యాలెంటెడ్ అనుపమ పరమేశ్వరన్, వెర్సటైల్ దర్శన రాజేంద్రన్, ప్రముఖ నటి సంగీత లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టైటిల్ ఫస్ట్ లుక్, కాన్సెప్ట్ వీడియోకి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ రత్నమ్మ గా సంగీత క్యారెక్టర్ ని పరిచయం చేస్తూ ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. హోమ్లీగా కనిపించిన సంగీత ఫస్ట్ లుక్ ఆకట్టుకుంది. శ్రీనివాసులు పివి, శ్రీధర్ మక్కువతో కలిసి విజయ్ డొంకాడ నిర్మాతలుగా ఆనంద మీడియా ఈ మూవీతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి గ్రాండ్ ఎంట్రీ ఇస్తోంది. ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్, కొన్ని గ్రామాలలోని అద్భుతమైన ప్రదేశాలలో ఈ సినిమా షూటింగ్ జరుపుకుంది. గోపీ సుందర్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి మృదుల్ సుజిత్ సేన్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ధర్మేంద్ర కాకరాల ఎడిటర్.



## కేంద్రమంత్రి శ్రీనివాస్‌వర్మకు ఎఫ్ఎన్‌సిసి ఘన సత్కారం



సౌత్ లోనే నెంబర్ వన్ స్థానంలో నిలబడి ఎన్నో మంచి కార్యక్రమాలు, నిర్వహిస్తున్న సంస్థ ఎఫ్ఎన్‌సి సి. ఈ ఆదివారం సాయంత్రం ఏపీ పార్లమెంట్ సభ్యులు, ఉక్కు మరియు భారీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ భూపతి రాజు శ్రీనివాస వర్మని ఘనంగా సత్కరించిన ఎఫ్ ఎన్ సి సి కార్యవర్గం సెక్రెటరీ ముళ్ళపూడి మోహన్, జాయింట్ సెక్రెటరీ వి. వి. ఎస్. ఎస్. పెద్దిరాజు, ట్రెజరర్ బి. రాజశేఖర్ రెడ్డి, జే. బాలరాజు, ఏడిద రాజా, సామా ఇంద్రపాల్ రెడ్డి,మరియు ఎఫ్.న్.సి.సి ఫార్మర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ నటులు మాగంటి మురళీమోహన్, సినీ రచయిత పరుచూరి గోపాలకృష్ణ, తెలుగు ఫిల్మ్ ఛాంబర్ సెక్రెటరీ కె.ఎల్. దామోదర్ ప్రసాద్, తెలుగు నిర్మాతల మండలి సెక్రెటరీ టి. ప్రసన్నకుమార్ మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్సాపూర్ పార్లమెంట్ సభ్యులు, ఉక్కు మరియు భారీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ భూపతి రాజు శ్రీనివాస వర్మ మాట్లాడుతూ : సౌత్‌లోనే నెంబర్ వన్ క్లబ్‌గా ఫిల్మ్ నగర్ క్లబ్‌కి పేరు వుంది. ఎఫ్ఎన్‌సిసి ఎప్పుడు మంచి కార్యక్రమాల్ని ఏర్పాటు చేస్తూ ఉంటుంది. నేషనల్ గేమ్స్ మరియు ప్రోగ్రామ్స్ చేస్తూ క్రీడాకారులను, కళాకారులను ఎంకరేజ్ చేస్తున్నారు అన్నారు.

## కన్నప్పలో మధుబాల

డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ ‘కన్నప్ప’లో దిగ్గజ నటులు భాగస్వామ్యం అవుతున్న సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్ట్‌లో డా.మోహన్ బాబు, మోహన్ లాల్, శరత్ కుమార్, ప్రభాస్, బ్రహ్మానందం, మధుబాల వంటి వారు నటిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్ కుమార్ ఈ సినిమాలో భాగమవుతున్నారు. ఇక ఈ సినిమా నుంచి బయటకొస్తున్న ఒక్కో అప్ డేట్ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ క్రమంలోనే తాజాగా కన్నప్ప సినిమా నుంచి మధుబాల లుక్ రిలీజ్ చేశారు మేకర్స్. చెంచుల వీరత్వాన్ని తెలిపేలా ఉన్న ఈ లుక్ ఆకట్టుకుంటోంది. ఈ మేరకు పోస్టర్ పై రాసిన పదాలు వీరనారి తెగువను తెలుపుతున్నాయి. తాజాగా వదిలిన ఈ పోస్టర్ సినిమాపై ఉన్న ఆసక్తిని రెట్టింపు చేసింది. మూవీ నుంచి వస్తున్న ప్రతీ ఒక్క అప్డేట్‌తో కన్నప్ప మీద అంచనాలు పెరుగుతూనే ఉన్నాయి. అనేక మంది పాన్ ఇండియా స్టార్స్ ఉండటం వల్ల అందరి దృష్టి ఈ ప్రాజెక్ట్ మీద పడింది.”కన్నప్ప” సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్ ఇచ్చే విజువల్ వండర్‌గా రాబోతోంది. ధైర్యవంతుడైన యోధుడు శివుని భక్తుడైన కన్నప్ప కథను అద్భుతంగా మల్చుతున్నారు.





## ఒదెల 2 క్లైమాక్స్ షూట్

తమన్నా భాటియా మోస్ట్ ఎవైటెడ్ సీక్వెల్ ఒదెల-2 కోసం మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్‌తో కలిసి ప్రేక్షకులను ఆకర్షించడానికి సిద్ధంగా వున్నారు. 2021 బ్లాక్‌బస్టర్ హిట్ ఒదెల రైల్వే స్టేషన్ సీక్వెల్ గా వస్తున్న ఈ మూవీని విజనరీ అశోక్ అశోక్ తేజ డైరెక్టర్ చేస్తున్నారు. ఇప్పటికే రిలీజైన ఫస్ట్ లుక్, గ్లింప్స్, షెడ్యూల్డ్ వర్కింగ్ వీడియోకి ప్రేక్షకుల నుండి అద్భుతమైన స్పందన వచ్చింది, సీక్వెల్‌పై ఎక్సయిట్మెంట్‌ని పెంచింది. ప్రస్తుతం, ఈ హైబడ్జెట్ మల్టీ లింగ్వల్ మూవీ హైదరాబాద్‌లోని ఆర్ఎఫ్‌సిలోని ఓదెల మల్లన్న టెంపుల్‌లో ఇంటెన్స్ క్లైమాక్స్ షూటింగ్‌తో జరుగుతోంది. అత్యంత కీలకమైన మ్యాసీవ్ టెంపుల్ సెట్ ని హై బడ్జెట్‌తో నిర్మించారు. తమన్నా, ఇతర నటీనటులతో పాటు 800 మంది జూనియర్ ఆర్టిస్టులు కూడా షూటింగ్‌లో పాల్గొంటు న్నారు. హైదరాబాద్ బోనాలు ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించు కుని మేకర్స్ కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. చీర కట్టుకుని, తమన్నా భాటియా తలపై బోనం మోస్తూ అద్భుతంగా కనిపించింది. కోఇన్సిడెంట్‌గా, బోనాల సంబరాలు జరుగుతున్నప్పుడు బోనాల ఎపిసోడ్‌ను షూట్ చేస్తున్నారు.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144